# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 17-6-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 255 | పేజీలు:6 | వెల: రూ.1/-


## భారీ వర్షాలకు విరిగిపడిన కొండచరియలు- హైవే ధ్వంసం

న్యూఢిల్లీ, జూన్ 16: ఎడతెగని భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఈశాన్యంలోని జాతీయ రహదారి ధ్వంసమైంది. ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం నుంచి భారీగా వర్షాలు కురిశాయి. దీంతో వరద ఉధృత వల్ల పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో మేఘాలయలోని లుమ్షనుంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 6 (ఎన్‌హెచ్ 06) భారీగా ధ్వంసమైంది. ఒక లారీ, కారు ఒక గుంతలో కూరుకుపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం ఏర్పడింది. రంగంలోకి దిగిన విపత్తు నిర్వాహణ అధికారులు సమాయక చర్యలు చేపట్టారు. ఎన్‌హెచ్ 6పై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో మరో రహదారి వైపు వెళ్లాలని వాహనదారులకు సూచించారు.కాగా, మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాల వద్ద పలు రోడ్డు మార్గాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. పలు ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్షించినట్లు చెప్పారు. ట్రాఫిక్‌ను సరిదిద్ది నిలిచిన వాహనాల కదలికలను గాడిలో పెట్టే చర్యలను చేపట్టినట్లు వెల్లడించారు. మరోవైపు ఒక భారీ లారీ రోడ్డు మధ్యలో కూరుకుపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నగరంలో 2,865 మంది పోలీసుల బదిలీలు

హైదరాబాద్, జూన్ 16:తెలం గాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో భారీగా పోలీసులు బదిలీలు అయ్యారు. నగరంలో 2,865 మంది పోలీసులను బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 219 మంది ఏఎస్‌ఐలు, 640మంది హెడ్ కానిస్టేబుళ్లు, 2006 మంది కానిస్టేబుళ్లు బదిలీ అయ్యారు. పోలీసు సిబ్బంది బదిలీ కోసం గత ఐదేండ్ల నుంచి నిరీక్షిస్తున్నారు. కరోనా కారణంగా కూడా రెండేండ్లుగా పోలీసుల బదిలీ ప్రక్రియ చేపట్టలేదు. మొత్తంగా ఈరోజు పోలీసు బదిలీల ప్రక్రియకు సంబంధించి నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రపతి ఎన్నికలు.. నామినేషన్ దాఖలు చేసిన లాలూ!

న్యూఢిల్లీ, జూన్ 16:రాష్ట్రపతి ఎన్నికలకు బుధవారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. నోటిఫికేషన్ విడుదలైన మొదటి రోజు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సరైన సత్రాలు లేకపోవడంతో ఒకరి నామినేషన్‌ను తిరస్కరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతి ఎన్నికలు జూలై 18న జరుగనుండగా.. నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 29 వరకు కొనసాగనున్నది.

నామినేషన్ దాఖలు చేసిన వారిలో బిహార్ సరన్‌కు చెందిన లాలూ ప్రసాద్ యాదవ్ అనే వ్యక్తి సైతం ఉన్నారని పార్లమెంటరీ వర్గాలు పేర్కొన్నాయి. బుధవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఢిల్లీ, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని తెలుస్తున్నది. ప్రెసిడెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థి నామినేషన్ పత్రాన్ని నిర్ణీత ఫార్మాట్‌లో నింపి, ఎలక్టోరల్ సభ్యుల్లో 50 మంది ప్రతిపాదించాల్సి ఉండగా.. మరో 50 మంది ఆ ప్రతిపాదనకు ఆమోదం తెలుపాల్సి ఉంటుంది. అలాగే రూ.15వేలు డిపాజిట్ చేయాలి.

## హైదరాబాద్‌లో 2,865 మంది పోలీసుల బదిలీ

హైదరాబాద్, జూన్ 16: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో 2,865 మంది పోలీసుల బదిలీ జరిగింది. ఏఎస్‌ఐలు ? 219, హెడ్ కానిస్టేబుళ్లు ? 640, కానిస్టేబుళ్లు ? 2,006 మంది బదిలీ అయ్యారు. పోలీసు సిబ్బంది బదిలీ కోసం గత ఐదేండ్ల నుంచి నిరీక్షిస్తున్నారు. కరోనా కారణంగా కూడా రెండేండ్లుగా పోలీసుల బదిలీ ప్రక్రియ చేపట్టలేదు. మొత్తంగా ఇవాళ పోలీసు బదిలీల ప్రక్రియకు సంబంధించి నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు వెలువడంతో పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విస్తరించిన నైరుతి రుతుపవనాలు.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్..



హైదరాబాద్, జూన్ 16:రాగల రెండు, మూడు రోజుల్లో హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతోపాటు గంటకు 30కి.మీ వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. నైరుతి రుతుపవనాలు గురువారం తెలంగాణ అంతటా విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని తెలిపింది. కాగా, పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నల్గొండ, నాగర్‌కర్నూలు, వనపర్తి, గద్వాల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్, ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని వివరించింది.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఇన్ని రోజులు భానుడి భగభగలతో అల్లాడిపోయిన ప్రజలకు వర్షాకాలం ప్రారంభమవడంతో ఉపశమనం లభించింది. తెల్లవారుజామునుంచే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రైతులు వానాకాలం సాగును ఉత్సాహంగా మొదలు పెట్టారు. నైరుతి రాకతో వర్షాలు కురుస్తుండడంతో రాష్ట్రమంతా వాతావరణం చల్లబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో బుధవారంనాడు వర్షాలు కురిశాయి. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్, సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ జిల్లాలో దేవరకొండలో భారీ వర్షం కురిసింది.

## తెలంగాణ పాఠశాలలు దేశానికే ఆదర్శం : మంత్రి మల్లారెడ్డి



హైదరాబాద్, జూన్ 16: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మన పట్టణం- మన బడి కార్యక్రమాన్ని గురువారం పోచారం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ బి.కొండల్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం, మధ్యాహ్న భోజన షెడ్లు తదితర మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం7,300 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు.తెలంగాణను ప్రగతి పథంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి చెప్పారు. పోచారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలలో మన పట్టణం- మన బడి కార్యక్రమంలో భాగంగా కోటి ఇరవై మూడు లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేష్, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు రాజశేఖర్, పోచమ్మ, సాయిరెడ్డి, శైలజ, బాల్‌రెడ్డి, మేనేజర్ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దేశానికే ఆదర్శం - సద్గురు జగ్గీ వాసుదేవ్



హైదరాబాద్, జూన్ 16:తెలంగాణకు హరితహారం ద్వారా పచ్చదనం పెంపు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని, మిగతా రాష్ట్రాలు ఈ పోటీని స్వీకరించాలని చెప్పారు సద్గురు శ్రీ జగ్గీ వాసుదేవ్. తన ప్రపంచ పర్యటనలో భాగంగా తెలంగాణాలోకి ప్రవేశించగానే భారీ పచ్చదనం ఆకర్షించిందని అన్నారు. వ్యవసాయంలో రసాయనాల వాడకంతో నేల తల్లి జీవం కోల్పోతోందని, రానున్న తరాలకు ఇది పెనుముప్పు కాబోతోంది అన్నారు సద్గురు జగ్గీ వాసదేవ్. పుడమికి, మట్టికి ప్రత్నామ్నాయం లేదని.. వీలైనంతగా కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన ఆకాంక్షించారు. సేవ్ సాయిల్ (మట్టిని రక్షించు) ఉద్యమాన్ని చేపట్టి ప్రపంచ యాత్ర చేస్తున్న సద్గురు హైదరాబాద్ మీదుగా బెంగుళూరు పయనం అయ్యారు. మార్గ మధ్యలో ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఐదవ విడతను శంషాబాద్ సమీపంలోని గొల్లూరు అటవీ ప్రాంతంలో సద్గురు స్వయంగా మొక్కలను నాటి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ సంతోష్ కుమార్ తో పాటు, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంభీపూర్ రాజు, దండే విఠల్ పాల్గొని మొక్కలు నాటారు.

### ఎంపీ సంతోష్ చిన్న వయసులో పెద్ద బాధ్యత తీసుకున్నారు : సద్గురు

చిన్న వయసులో పెద్ద కార్యక్రమం చేపట్టిన సంతోష్ కుమార్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని సద్గురు ప్రశంసించారు. సేవ్ సాయిల్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రెండు ఉద్యమాల లక్ష్యం ఒక్కటేనని పుడమిని కాపాడుతూ, ప్రకృతి, పర్యావరణం ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరికీ తెలియజెప్పటమే అన్నారు.

### పూర్వజన్మ సుకృతం- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విజయవంతం- సద్గురు ఆశీస్సులు : ఎంపీ సంతోష్ కుమార్

ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు మానస పుత్రిక తెలంగాణకు హరితహారం స్ఫూర్తితో, దేశమంతా హరిత భావజాలం వ్యాపింపచేయాలని నాలుగేళ్ల క్రితం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టామని ఎంపీ సంతోష్ కుమార్ తెలిపారు. ఐదో యేట అడుగు పెట్టిన తమను వెన్నంటి ప్రోత్సహిస్తూ, గ్రీన్ ఇండియా తరపున చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న ప్రతీ ఒక్కరికీ సంతోష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఇంతటి ఆదరాభిమానాలు, సద్గురు ఆశీస్సులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అందుకోవటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి భూపాల్ రెడ్డి, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నాఆ ప్రియాంక వర్గీస్, ప్రభుత్వ సలహాదారు ఆర్. శోభ, పీసీసీఎఫ్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ ఆర్.ఎం. డోబ్రియల్, అదనపు పీసీసీఎఫ్ సునీతా భగవత్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రంగారెడ్డి డీఎఫ్ఓ జానకిరామ్, ఎఫ్ఆర్వో విష్ణు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతినిధులు రాఘువ, కరుణాకర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పాలనలో కొడంగల్‌కు కొత్తరూపు : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, జూన్ 16:టీఆర్ఎస్ పాలనలో కొడంగల్ కొత్తరూపు సంతరించుకున్నదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. గతంలో ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పని చేసిన రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటాయి తప్ప.. అభివృద్ధి మాత్రం గడప దాటలేదని ధ్వజమెత్తారు. కొడంగల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు.

వికారాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాల్లో మొత్తం రూ. 42.34 కోట్లతో 6 అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 8 అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు చేసుకోవడం సంతోషంగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కోస్గి ఆస్పత్రిని రెండు నెలల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కోరిక మేరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సదుపాయాలు పెంచి, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామన్నారు. కొడంగల్‌లోనూ డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కొడంగల్ నియోజకవర్గానికి రేపోమాపో పాలమూరు ఎత్తిపోతల నీళ్లు తెచ్చి మీ పాదాలు కడుగుతామన్నారు. పాలమూరు ప్రాజెక్టును అడ్డుకునేందుకు కేసులు వేస్తున్నారు. అయినా పనులు ఆగవని తేల్చిచెప్పారు. త్వరలోనే కొడంగల్‌కు సాగునీరు తీసుకొస్తామని స్పష్టం చేశారు. గతంలో ఇక్కడ తాగునీటి సమస్య ఉండే.. మిషన్ భగీరథతో ఆ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఎనిమిదేండ్లు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి.. ఈ నియోజకవర్గానికి ఒక హాస్పిటల్, డిగ్రీ కాలేజీ, బస్ డిపో ఎందుకు తేలేకపోయారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఖతం అయిపోయిందన్నారు. ఆ పార్టీది ముగిసిన చరిత్ర అని నిప్పులు చెరిగారు.

## జూన్17,18వ తేదీలలో గుజరాత్‌ను సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 16:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జూన్ 17వ తేదీ మరియు 18వ తేదీ లలో గుజరాత్ ను సందర్శించనున్నారు. పావాగఢ్ గుట్ట మీద పునర్ అభివృద్ధి పనులు పూర్తి అయిన శ్రీ కాళిక మాత ఆలయాన్ని ప్రధాన మంత్రి జూన్ 18వ తేదీ నాడు ఉదయం సుమారు 9గంటల 15 నిమిషాల వేళ కు సందర్శించి, ఆ ఆలయాన్ని ప్రారంభిస్తారు. తదనంతరం సుమారు 11:30 గంటల వేళ లో విరాసత్ వన్ ను ఆయన సందర్శించనున్నారు. ఆ తరువాత మధ్యాహ్నం పూట దాదాపు 12గంటల 30 నిమిషాల వేళ కు ఆయన వడోదరా లో 'గుజరాత్ వడోదరా లో జరిగే గుజరాత్ గౌరవ్ అభియాన్ లో ప్రభుత్వాని కి చెందిన వివిధ పథకాల లబ్ధిదారులు పాలుపంచుకోనున్నారు. ప్రధాన మంత్రి 16,000 కోట్ల రూపాయల కు పైగా విలువైన వేరు వేరు రైల్ వే ప్రాజెక్టుల లో కొన్ని ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయడమే కాకుండా, మరికొన్ని ప్రాజెక్టుల కు శంకుస్థాపన లు కూడా చేయనున్నారు. దేశ ప్రజల కు అంకితం చేయనున్న ప్రాజెక్టుల లో న్యూ పాలన్ పుర్ - మదార్ సెక్షన్ లోని 357 కి. మీ. పొడవైన డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్; అహమదాబాద్-బోటాద్ సెక్షన్ లో 166 కి. మీ. మేర గేజ్ కన్వర్శన్ లతో పాటు 81 కి. మీ. పొడవైన పాలన్ పుర్-మీఠా సెక్షన్ విద్యుదీకరణ సహా ఇతర ప్రాజెక్టు లు ఉన్నాయి. ప్రధాన మంత్రి సూరత్, ఉద్ నా, సోం నాథ్ మరియు సాబర్ మతీ స్టేశన్ ల పునర్ అభివృద్ధి పనుల కు శంకు స్థాపన చేయడం తో పాటుగా రైల్ వే రంగం లో ఇతర కార్యక్రమాల కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు లు లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడం లో తోడ్పడడం తో పాటు గా ఆ ప్రాంతం లో వ్యవసాయ రంగాని కి మరియు పారిశ్రామిక రంగాని కి వెన్నుదన్ను గా నిలువనున్నాయి. అవి ఆ ప్రాంతం లో సంధానాన్ని కూడా మెరుగు పరచి, ప్రయాణికుల కు సౌకర్యాల ను పెంచుతాయి.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లో భాగం గా, మొత్తం 1.38 లక్షల గృహాల ను ప్రధాన మంత్రి అంకితం చేయనున్నారు. వీటిలో, పట్టణ ప్రాంతాల లో దాదాపు గా 1,800 కోట్ల రూపాయల విలువైన ఇళ్ళు, అలాగే గ్రామీణ ప్రాంతాల లో 1,530 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన ఇళ్ళు కలసి ఉన్నాయి. వీటికి అదనం గా, 310 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన సుమారు 3000 గృహాల కు ఖత్ ముహూర్తం కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో భాగం గా, ఖేడా, ఆణంద్, వడోదరా, ఛోటా ఉదేపుర్ మరియు పంచమహల్ లలో 680 కోట్ల రూపాయల పైచిలుకు విలువ కలిగిన వివిధ అభివృద్ధి పనుల లో కొన్నింటిని ప్రధాన మంత్రి ప్రజల కు అంకితం చేస్తారు; మరి కొన్ని పనుల కు శంకుస్థాపన చేస్తారు. ఆ ప్రాంతం లో ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంపొందింప చేయడం అనేది ఈ పథకాల లక్ష్యం గా ఉంది.ప్రధాన మంత్రి గుజరాత్ లోని దభోయి తాలూకా లో ఉన్న కుంఢేలా గ్రామం లో గుజరాత్ కేంద్రీయ విశ్వవిద్యాలయాని కి శంకుస్థాపన చేయనున్నారు.

ఈ విశ్వవిద్యాలయాన్ని వడోదరా నగరాని కి దాదాపు 20 కిలో మీటర్ ల దూరం లో సుమారు 425 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించడం జరుగుతుంది; ఈ విశ్వవిద్యాలయం 2,500 మంది కి పైగా విద్యార్థుల కు ఉన్నత విద్య బోధన ను అందుబాటు లోకి తీసుకు రానుందితల్లి మరియు బిడ్డ ల ఆరోగ్యాన్ని మెరుగు పరచడం పై శ్రద్ధ వహించే 'ముఖ్యమంత్రి మాతృశక్తి యోజన' ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఈ పథకాని కి 800 కోట్ల రూపాయలు వ్యయం కానుంది. ఈ పథకం లో గర్భిణుల కు, బాలింతల కు 2 కిలోల శనగల ను, ఒక కిలో కందిపప్పు ను, ఒక కిలో వంట నూనె ను ఉచితం గా ప్రతి నెల అంగన్ వాడీ కేంద్రాల నుంచి ఇవ్వడం జరుగు తుంది. ప్రస్తుతం రాష్ట్రం లోని ఆదివాసీ లబ్ధిదారులు అందరికీ వర్తింప చేస్తున్న 'పోషణ్ సుధ్ యోజన' కోసం దాదాపు గా 120 కోట్ల రూపాయల ను ప్రధాన మంత్రి వితరణ చేయనున్నారు. ఆదివాసులు నివసిస్తున్న జిల్లాల లో గర్భవతుల కు మరియు బిడ్డల కు పాలు ఇచ్చే తల్లుల కు ఐరన్ మాత్రల ను మరియు కాల్షియమ్ మాత్రల ను అందజేయడం తో పాటుగా పోషణ విజ్ఞానం సంబంధి అవగాహన ను ప్రచారం చేసే ప్రయోగం సఫలం అయిన దరిమిలా ఈ చర్య ను చేపట్టడం జరుగుతోంది.పావాగఢ్ గుట్ట పైన ఉన్నటువంటి శ్రీ కాళిక మాత ఆలయాన్ని పునర్ అభివృద్ధి చేసిన అనంతరం ఆ ఆలయాన్ని ప్రధాన మంత్రి ప్రారంభిం చనున్నారు. ఆ ప్రాంతం లో ఉన్న అతి ప్రాచీన ఆలయాల లో ఒకటి గా ఉన్న ఈ ఆలయం పెద్ద సంఖ్య లో యాత్రికుల ను ఆకర్షిస్తోంది. ఈ ఆలయాన్ని రెండు దశల లో పునర్ అభివృద్ధి పరచడం జరిగింది. ఒకటో దశ పునర్ అభివృద్ధి పనుల అనంతరం ప్రధాన మంత్రి ఈ సంవత్సరం ఏప్రిల్ లో ఆ ఆలయ భాగాన్ని ప్రారంభి ంచారు. రెండో దశ పునర్ అభివృద్ధి పనుల కు 2017వ సంవత్సరం లో ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు రెండో దశ ఆలయ భాగాన్ని ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. ఈ దశ లో ఆలయ ఆధారం విస్తరణ పనులు మరియు మూడు స్థాయిల లో 'పరిసరం' పునర్ నిర్మాణ పనులు, వీధి దీపాలు, సిసి టివి వ్యవస్థ మొదలైన సదుపా యాలు వంటివి భాగం గా ఉన్నాయి.

## గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయాలంటూ రైతుల దీక్ష



హైదరాబాద్, జూన్ 16: సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ ట్రయల్ రన్ వెంటనే ప్రారంభించాలని కోరుతూ అక్కన్నపేట మండలంలోని గొల్లకుంట రైతులు గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ మెట్ట ప్రాంతానికి శాశ్వతంగా కరువును దూరం చేసి, గోదావరి జలాలతో మూడు కాలాల పాటు పంటలు పండేలా కృషి చేస్తున్నారన్నారు.

గోదావరి నీళ్లతో హుస్నాబాద్ ప్రాంతమంతా పచ్చగా మారుతుందన్నారు. భూ నిర్వాసితులను తప్పుదారి పట్టిస్తూ ప్రతిపక్షాలు ప్రాజెక్ట్ ట్రయల్ రన్‌ను అడ్డుకోవడం సరికాదన్నారు. రైతులకు మేలుచేసే సాగునీటి ప్రాజెక్టులపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు.

ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రజలు, రైతుల పక్షాన ఆలోచన చేసి ప్రాజెక్ట్ ట్రయల్ రన్‌కు సహకరించాలని రైతులు కోరారు. భూ నిర్వాసితులు త్యాగం చరిత్రలో ఎప్పటికి మరిచిపోలేనిదన్నారు. రైతుదీక్షలో గుబ్బడి, గొల్లకుంట గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ గజదొంగ అరెస్ట్..

హైదరాబాద్, జూన్ 16: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ గజదొంగను పోలీసులు అరెస్టు చేశారు. ఈ గజదొంగకు సంబంధించిన వివరాలను సీపీ స్టీఫెన్ రవీంద్ర మీడియాకు వెల్లడించారు. కోటిపల్లి చంద్రి అనే దొంగ.. తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు సీపీ తెలిపారు. నిందితుడి వద్ద 57 తులాల బంగారు ఆభరణాలు, రూ. 2.70 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

కూకట్‌పల్లి పరిధిలో 2005 నుంచి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సీపీ తెలిపారు. చంద్రిపై సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 10, సంగారెడ్డి జిల్లా పరిధిలో 33 కేసులు ఉన్నాయి. పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించి వచ్చినప్పటికీ చంద్రి ప్రవర్తనలో మార్పు రాలేదని సీపీ పేర్కొన్నారు.

## ఈ నెలాఖరులో ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లనున్న- సీఎం జగన్

అమరావతి, జూన్ 16:ఏపీ సీఎం జగన్ ఈ నెలాఖరులో ఫ్రాన్స్ పర్యటనకు వెళ్తున్నారు. రీసెంట్ గా దావోస్ కు వెళ్లింది అధికారిక పర్యటన అయితే? ఇప్పుడు ఫ్రాన్స్ కు వెళ్తున్నది వ్యక్తిగత పర్యటన. జగన్ పెద్ద కూతురు హర్షిణి రెడ్డి ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నారు. పారిస్ లోని ప్రతిష్ఠాత్మక ఇన్సీడ్ బిజినెస్ స్కూల్లో ఆమె చదువుతున్నారు. వచ్చే నెల 2న బిజినెస్ స్కూల్లో కాన్వొకేషన్ కార్యక్రమం జరగనుంది. తన కూతురు కాన్వొకేషన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ గానములో' నటునిమిలా
మానితమగు కీర్తినొంది మహిత గుణలచే
ధ్యానించంబడే నటుని- ఈ
మానం బుగ దలచెదను – 'అనూపు కుమారున్' !!

(జూన్ 17 నటుడు అనూపుకుమార్ పుట్టినరోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210




ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

హైదరాబాద్

ప్రముఖ కవి

డా॥ ఎన్. గోపి

73వ జన్మదినం సందర్భంగా

గ్రంథావిష్కరణలు



డా॥ ఎన్. గోపి బృహత్కవితా సంపుటి

'మనిషిని కలిసినట్టుండాలి'

డా॥ ఎస్. రఘు సంపాదకత్వ నిర్వహణలో

నిరంతర

('ఎన్. గోపి సాహిత్యంపై విమర్శ, సమీక్షావ్యాసాల' ప్రత్యేక సంచిక)

తేది: ఆదివారం 26 జూన్, 2022, సాయంత్రం 5 గంటలకు

తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం, నాంపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథులు - ఆవిష్కర్తలు :

శ్రీ వంగల హర్షవర్ధన్

ప్రముఖ సాహితీ వేత్త - 'మనిషిని కలిసినట్టుండాలి' ఆవిష్కర్త

శ్రీ కె. రామచంద్రమూర్తి

ప్రముఖ సీనియర్ పాత్రికేయులు - 'నిరంతర' ఆవిష్కర్త

అధ్యక్షులు :

డా॥ వోలేటి పార్వతీశం

ప్రముఖ సాహితీవేత్త

విశిష్ట అతిథి :

ఆచార్య సూర్యాధనంజయ్

ఉస్మానియా తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు

# ఎడారీకరణ ముంగిట్లో ప్రపంచ మానవాళి...!

(17 జూన్ 'ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం' సందర్భంగా)

1960ల్లో నార్మన్ బోర్లాగ్ నాయకత్వంలో వచ్చిన హరిత విప్లవంతో వరి, గోధుమ లాంటి పొట్టి పంటలను ఏళ్ల తరబడి సాగుచేయడంతో నేలలు నిస్సారమై ఎడారీకరణకు బీజాలు పడ్డాయి. సహజ విపత్తులు లేదా మానవ కృత్రిమ కార్యాల వల్ల సారవంతమైన నేల నిర్వీర్యం, నిస్సారం కావడాన్ని ఎడారీకరణగా పేర్కొంటారు. 1970ల్లో వచ్చిన స్వల్పకాలిక వరి వంగడాల సాగుతో దిగుబడులు పెరిగినా, నాణానికి మరో వైపులా సారవంతమైన వ్యవసాయ నేలలు క్రమంగా నిస్సారమైన ఎడారులుగా మారే ప్రమాదపు అంచున ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూపీ, పంజాబ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి గంగా పరివాహక ప్రాంతాల్లో 5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ క్షేత్రాలు ఎడారీకరణకు చేరువలో ఉన్నాయని శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. అవగాహన లేమి, అశాస్త్రీయ సాగు పద్ధతులతో సారవంతమైన నేలల్ని నిస్సారమైన ఎడారి భూములుగా మార్చుటతో కరువుకాటకాలు పెరుగుతున్నాయని గమనించిన ఐరాస ప్రతి ఏటా 17 జూన్‌న 'ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక పోరు దినం' పాటించట జరుగుతున్నది.

ఎడారీకరణ ముంగిట్లో మానవాళి:

భూగోళంపై ఉన్న నేలలో 40 శాతం వరకు నీటి వసతులు లేని బీడు భూములే (డ్రై లాండ్స్) ఉన్నాయని, ఈ భూముల్లో 2 బిలియన్ల ప్రజలు జీవిస్తున్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 12 మిలియన్ ఘనపు కిలోమీటర్ల శుష్క భూములు (అరీడ్ లాండ్స్) ఎడారీకరణకు లోనైనాయని, దాదాపు 20 శాతం బీడు భూములు క్షీణత(డీగ్రేడేషన్)కు గురి అయ్యాయని గణాంకాలు వివరిస్తున్నాయి. భూగోళంపై ఉన్న 20 శాతం నేలల్లో సగం వరకు ఎడారీకరణ ప్రమాదపు అంచున ఉన్నాయని, ప్రతి ఏటా 12 మిలియన్ హెక్టార్ల సారవంతమైన నేల ఎడారీకరణ ఉచ్చులో పడుతున్నదని తేలింది. ఈ అవాంఛనీయ సంక్షోభ ఫలితంగా 3 బిలియన్ల ప్రజలు ఆహార కొరతతో పేదరికంలోకి నెట్టబడడం జరుగుతున్నది. ఈ దుష్పరిణామాల వల్ల ఒక బిలియన్ ప్రజల ఆకలి చావులు పెరుగుతాయని పేర్కొనబడింది.

సత్వరమే మానవ సమాజం మేల్కొని ఎడారీకరణకు అడ్డుకట్టవేయని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తి పడిపోయి, 30 శాతం ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడం, పేదరికం పెరగడం జరిగి, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను అధిగమించడం వీలుకాని దుస్థితి వస్తుందని గమనించాలి. 2030 వరకు 350 మిలియన్ హెక్టార్ల నిస్సార ఎడారి భూముల నాణ్యతను పునర్ ప్రతిష్టాపన చేయడంతో దాదాపు 26 గిగా టన్నుల గ్రీన్‌హౌజ్ వాయువులు వాతావరణలోంచి తొలగించబడుతాయని అంచనా వేస్తున్నారు. ఎడారీరకణను కట్టడి చేయడంతో వ్యవసాయం, వ్యవసాయ ఆధార ఉపాధులు, అనుబంధ పరిశ్రమలు, పోషకాహార లభ్యత, నీటి లభ్యత, జీవ వైవిధ్య పరిరక్షణ పెరిగి వాతావరణంలో సకారాత్మక మార్పులకు పునాది పడుతుంది.

ఎడారీకరణకు కారణాలు:

ఈ నేలలకు పోషకాలను అందిస్తూ, వెంటనే సారాన్ని అందించని యెడల వ్యవసాయ యోగ్యతను కోల్పోయి, వ్యవసాయ వినియోగానికి పనికి రాకుండా శుష్క భూములుగా మారిపోతాయని గమనించాలి. సకాలంలో స్పందించని యెడల కొంత కాలానికి నేల నాణ్యత క్షీణించి, క్రమంగా వ్యవసాయ దిగుబడులు పూర్తిగా తగ్గి, శాశ్వితంగా కోలుకోలేని దుస్థితికి చేరుతూ ఎడారులను తలపిస్తాయి. నేలను అత్యాశతో సాగుకు వాడితే పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, జీవ వైవిధ్య వినాశనం, అంటువ్యాధులు ప్రబలడం జరుగుతాయి. దీని పర్యవసానంగా నీటి కొరత, జీవన భృతి కోల్పోవడం, ప్రకృతి విపత్తులు కూడా జరగవచ్చు.

కృత్రిమ ఎరువులు అధికంగా వాడడం , విచక్షణారహిత రసాయనాల వాడకం, అధిక నీటి వినియోగంతో దిగుబడులు పెరిగి ఆహార భద్రత సుసాధ్యమైనప్పటికీ ఏకకాలంలో ఎడారీకరణ కూడా పెరగడం విచారకరం. నేలలోని సారాన్ని అనేక ఏండ్లుగా దురాశతో వాడుతూ, దిగుబడులను పెంచుకునే ప్రయత్నాలలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడడంతో నేలలోని హిత సూక్ష్మజీవులు, ఇతర జీవులు నశించడంతో సారవంతమైన నేలలు క్రమంగా నిస్సారమై ఎడారీకరణకు చేరువ కావడం చూస్తుండగానే జరిగిపోయింది. నేల ఎడారీకరణ, నేల కోత, నేల నాణ్యతలో క్షీణతలు కాలక్రమంలో జరగడం వాస్తవ అనుభవంగా గుర్తిస్తున్నాం. అడవుల నరికి వేత, పచ్చిక బయళ్లు / చెట్టు చేమల్ని తొలగించడం, పశుగ్రాస వినియోగం, వ్యవసాయ క్షేత్రాల విస్తరణ, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ లాంటి మానవ ఆధునిక క్రియలు ఎడారీకరణను అనేక రెట్లు పెంచడం జరిగింది. అత్యాధునిక యంత్రాల వినియోగం, ఒకే రకమైన పంటలు వేయడం, నేల నాణ్యతను అతిగా పీల్చడం, నేల కాలుష్యం లాంటి కారణాలతో నాణ్యమైన నేలలు నిస్సారమై ఎడారులను తలపించుట ప్రారంభమైంది.

ఎడారీకరణ కట్టడి మార్గాలు:

ఆహార వ్యర్థాలను తగ్గించడంతో పాటు పంట మార్పిడి పద్ధతులు, పరిమిత పట్టణీకరణ, విచక్షణాయుత ఎరువులు/ పురుగు మందులు వాడకం లాంటి అనేక చర్యలు ఎడారీకరణను అడ్డుకుంటాయి. సారవంతమైన నేలలు మానవాళి ఉనికికి ప్రతిరూపాలని తెలుసుకొంటూ, గ్రీన్‌హౌజ్ వాయువులను నియంత్రిణ చేయడమే కాకుండా మె?క్కలు, జంతువులు, మానవాళిని సుసంపన్నం చేయడానికి ఎడారీకరణకు ఆనకట్ట వేయబడుతుంది. మానవ కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడులను అందించుటలో సారవంతమైన నేలలు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయని, నేల సారాన్ని కాపాడడమంటే జీవన ప్రమాణాలను పెంచుకోవడమే అని భావిద్దాం. నాణ్యమైన మట్టి సువాసనను ఆశ్విరాదిస్తూ, పిడికిళ్లోకి తీసుకొని ముద్దాడుదాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## "అగ్నివీర్స్' సర్వీస్ అనంతర కొనసాగింపు - వారి సేవలు వినియోగించుకుంటామన్న టెలికాం శాఖ"

న్యూఢిల్లీ, జూన్ 16:'అగ్నిపథ్ పథకం' కింద సాయుధ దళాలలో 'అగ్నివీర్స్' లను నాలుగేళ్ల పాటు నియామకంపై ప్రభుత్వం 14 జూన్ 2022న పరివర్తనాత్మక ప్రకటన చేసిన తర్వాత, టెలికాం శాఖ (ఆనీ) అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో (ుాఖబ) నేడు సమావేశాన్ని నిర్వహించింది. సాయుధ దళాలతో 4 సంవత్సరాల పాటు సేవలందించి బయటకు రానున్న శిక్షణ పొందిన 'అగ్నివీర్'ల ప్రతిభ, క్రమశిక్షణ మరియు నైపుణ్యాలను సాధారణంగా టెలికాం రంగం మరియు ముఖ్యంగా టీఎస్‌పీలు ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై వివిధ మార్గాలను సమావేశంలో చర్చించారు. టెలికాం శాఖ సీనియర్ అధికారులతో పాటు మొత్తం 4 టీఎస్‌పీల (ఎయిర్ టెల్, బిఎస్ఎన్ఎల్, రిలయన్స్ జియో, వొడాఫోన్-ఐడియా) ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ఢిల్లీలోని సంచార్ భవన్‌లో సభ్యులు (టెక్నాలజీ) అధ్యక్షతన సమావేశం జరిగింది.

సమావేశ చర్చల్లో భాగంగా, 'అగ్నివీర్స్' నియామకం చేపట్టిన అనంతరం వారు చేయగలిగే ప్రాంతాలను గుర్తించారు. వీటిలో ఆప్టికల్ ఫైబర్ మెయింటెనెన్స్, ఎయిర్ కండిషనింగ్ పరికరాలు, మౌలిక సదుపాయాల సదుపాయం ముఖ్యంగా చివరి మైలు కనెక్టివిటీ, ఫైబర్ టు హోమ్ (ఈఖఉ), కస్టమర్ ఇంటర్‌ఫేస్ ప్రాంతాలలో ఉన్నాయి. ఈ పథకం ఫలితంగా అందుబాటులోకి వచ్చే శిక్షణ పొందిన/నైపుణ్యం కలిగిన మరియు క్రమశిక్షణ కలిగిన యువత ప్రతిభను టెలికాం రంగంతో సహ దేశానికి ఒక ఆస్తిగా ఉండవచ్చని టీఎస్‌పీలు అంగీకరించాయి. టీఎస్‌పీలు వారికి కావల్సిన నిర్దిష్ట నిపుణత కలిగిన వాటికోసం త్వరలో తిరిగి చెప్పేందుకు నిర్ణయించారు. ఈ 'అగ్నివీర్లు' సాయుధ దళాలలో పనిచేసిన సమయంలో వారికి ఈ నిర్దిష్ట అంశాలు/ప్రాంతాల్లో శిక్షణ అందించగలిగితే, వారు తమ అగ్నిపథ్ సేవను పూర్తి చేసినప్పుడు వారు పరిశ్రమకు సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు.

## గజ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దర్శనం



తిరుపతి : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన బుధవారం రాత్రి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు గజ వాహనంపై దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా వాహనసేవ జరిగింది. హైందవ సనాతన ధర్మంలో గజ వాహనానికి విశిష్ట ప్రాధాన్యత ఉంది. రాజసానికి ప్రతీక మదగజం. రణరంగంలో గానీ, రాజదర్బారుల్లో గానీ, ఉత్సవాల్లో గానీ గజానిదే అగ్రస్థానం. అటువంటి వాహనసేవను భక్తులు వీక్షించి స్వామికృపకు పాత్రులయ్యారు.

## దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్

మెదక్, జూన్ 14 (నేటినిజం ప్రతినిధి): దుబ్బాక సర్కారు దవాఖానాల్లో మరో అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దక్కపల్లి గ్రామానికి చెందిన ఉలి సుజాత గత రెండు సంవత్సరాల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ అనేక ఆసుపత్రిలు తిరిగి ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లింది. అక్కడి ఖఉఅ డాక్టర్ ధర్మ దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఇక్కడికి వచ్చిన తర్వాత అన్ని వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసిన తర్వాత రక్తం గ్రూప్– ః నెగిటివ్ అని నిర్ధారణ అయింది. రక్తం 9 గ్రాములు అంటే 2 రక్తం ప్యాకెట్లు తెప్పించి మా వైద్య సిబ్బంది రక్తం ఎక్కించినారు. ఈరోజు డాక్టర్ హేమరాజ్ సింగ్ 18లీ12లీ12 సెంటిమీటర్ల సర్వైకల్ ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించడం జరిగింది. సుజాత ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు. ఇలాంటి ఆపరేషన్లు దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల ఆపరేషన్లు చేస్తునం చుట్టూ ప్రక్క జిల్లాలు, గ్రామాల ప్రజలు దుబ్బాక ఆసుపత్రికి వచ్చి మా సేవలను పొందగలరని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. సిబ్బంది డాక్టర్ బల్బీర్ సింగ్, మత్తు డాక్టర్ రాఘవేందర్ ,స్టాఫ్ నర్సులు రేణుక ,ధనలక్ష్మి , ఆరోగ్య శ్రీ సిబ్బంది శ్రీహరి ,కుమార్ ,నవీన్ , థియేటర్ సిబ్బంది కమలాకర్, శ్రీనివాస్ ,లావణ్య పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ ఆరోగ్య శ్రీ కింద చేయడం జరిగింది.





## టెలికమ్ సేవలను అందించే సంస్థలకు వ్యాపార నిర్వహణ వ్యయాన్ని తగ్గించేందుకు చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 16:ప్రజల కు మరియు వ్యాపార సంస్థల కు 5జి సేవల ను అందించడం కోసం స్పెక్ట్రమ్ ను సఫలమైన వేలందారుల కు కేటాయించడం కోసం స్పెక్ట్రమ్ యొక్క వేలం ను నిర్వహించాలి అంటూ టెలికమ్యూనికేశన్స్ విభాగం చేసిన ఒక ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

డిజిటల్ ఇండియా, స్టార్ట్-అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా ల వంటి కార్యక్రమాల మాధ్యమం ద్వారా డిజిటల్ కనెక్టివిటీ అనేది ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన విధాన సంబంధి కార్యక్రమాల లో ఓ మహత్వపూర్ణ భాగం గా మారింది.

బ్రాడ్ బ్యాండ్ అనేది ప్రత్యేకించి మొబైల్ బ్రాడ్ బ్యాండ్ అనేది పౌరుల దైనందిన జీవనం లో విడదీయలేనటువంటి భాగం అయిపోయింది. 2015వ సంవత్సరం తరువాతి నుంచి దేశవ్యాప్తం గా 4జి సేవ లు శరవేగం గా విస్తరించడం తో దీనికి ఒక పెద్ద ఉత్తేజం లభించింది. 2014వ సంవత్సరం లో నమోదైన 10 కోట్లు గా ఉన్న చందాదారుల తో పోలిస్తే ప్రస్తుతం 80 కోట్ల మంది చందాదారుల కు బ్రాడ్ బ్యాండ్ విస్తరించింది.

ఈ విధమైనటువంటి అగ్రేసర విధాన సంబంధి కార్యక్రమాల మాధ్యమం ద్వారా, మొబైల్ బ్యాంకింగ్ ను, ఆన్ లైన్ ఎడ్యుకేశన్ ను, టెలి మెడిసిన్ ను, ఇ-రేశన్ ల వంటి వాటి ని అంత్యోదయ కుటుంబాల చెంతకు ప్రభుత్వం తీసుకు పోగలిగింది.

దేశం లో రూపుదిద్దినటువంటి 4జి ఇకో-సిస్టమ్ ఇప్పుడు 5జి ని దేశీయం గా అభివృద్ధి పరచడాని కి బాట ను వేసింది. భారతదేశం లో అగ్రగామి సాంకేతిక విజ్ఞాన సంస్థ లు ఎనిమిదింటి లో 5జి టెస్ట్ బెడ్ సెటప్ అనేది భారతదేశం లో దేశవాళీ 5జి సాంకేతికత యొక్క ప్రవేశాన్ని వేగవంతం చేస్తున్నది. మొబైల్ హ్యాండ్ సెట్ లు, టెలికం ఉపకరణాల కోసం ఉద్దేశించిన ఉత్పత్తి తో ముడిపెట్టిన ప్రోత్సాహకం (పిఎల్ఐ) పథకాలు మరియు ఇండియా సెమీకండక్టర్ మిశన్ యొక్క ప్రారంభం అనే పరిణామాలు భారతదేశం లో 5జి సేవల ను ప్రారంభించడాని కి వీలుగా ఒక బలమైన ఇకో-సిస్టమ్ ను నిర్మించడం లో సహాయకారి అవుతాయన్న అంచనా ఉన్నది. భారతదేశం 5జి సాంకేతికత మరియు త్వరలో రానున్న 6జి సాకేంతికత రంగం లో అగ్రగామి దేశం గా ఉనికి లోకి వచ్చేందుకు ఎంతో కాలం పట్టేటట్లేమీ లేదు.

స్పెక్ట్రమ్ అనేది యావత్తు 5జి ఇకో-సిస్టమ్ లో ఒక విడదీయలేనటువంటి మరియు ఎంతో అవసరమైనటువంటి భాగం గా ఉంది. నూతన తరం వ్యాపారాల ను సృష్టించేటువంటి, వ్యాపార సంస్థల కు అదనపు ఆదాయాన్ని అందించేటువంటి మరియు కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞ?నాల వినియోగం ద్వారా ఉపాధి అవకాశాల ను కల్పించేటువంటి శక్తియుక్తులు రాబోయే 5జి సేవల కు ఉన్నాయి.

20 సంవత్సరాల పాటు చెల్లుబాటు అయ్యే వ్యవధి తో మొత్తం 72097.85 మెగా హెర్ట్ జ్ (ఎమ్ హెచ్ జడ్) స్పెక్ట్రమ్ ను 2022వ సంవత్సరం జులై నెల ఆఖరు కల్లా వేలం ద్వారా ఇవ్వడం జరుగుతుంది. ఈ వేలాన్ని వివిధ తక్కువ స్థాయి (600 ఎమ్ హెచ్ జడ్, 700 ఎమ్ హెచ్ జడ్, 800 ఎమ్ హెచ్ జడ్, 900 ఎమ్ హెచ్ జడ్, 1800 ఎమ్ హెచ్ జడ్, 2100 ఎమ్ హెచ్ జడ్, 2300 ఎమ్ హెచ్ జడ్), మధ్య స్థాయి (3300 ఎమ్ హెచ్ జడ్) మరియు అధిక స్థాయి లో 26 గీగా హెర్ట్ జ్ (జిహెచ్ జడ్) ఫ్రీక్వెన్సీ బ్యాండ్ లలో ఉండే స్పెక్ట్రమ్ కోసం నిర్వహించడం జరుగుతుంది.

మధ్య బ్యాండ్ స్పెక్ట్రమ్ ను మరియు అధిక బ్యాండ్ స్పెక్ట్రమ్ ను టెలికమ్ సేవలను అందించే సంస్థ లు 5జి టెక్నాలజీ ఆధారితమైన సేవల ను వేగవంతం గాను, సామర్థ్యం తోను అందించడానికి ఉపయోగించుకొంటాయని ఊహించడం జరుగుతున్నది. ఈ వేగం మరియు సామర్థ్యం ఇప్పటి 4జి సేవల తో పోలిస్తే దాదాపు గా 10 రెట్లు ఎక్కువ గా ఉండగలదు.టెలికమ్ సెక్టర్ లో 2021వ సంవత్సరం సెప్టెంబర్ లో ప్రకటించిన సంస్కరణ ల వల్ల స్పెక్ట్రమ్ వేలాని కి లబ్ధి కలుగనుంది. సంస్కరణల లో సున్నా స్పెక్ట్రమ్ ఉపయోగ చార్జీ లు (ఎస్ యుసి) ఒక భాగం గా ఉంది. టెలికమ్ నెట్ వర్క్ ల నిర్వహణ వ్యయం పరం గా చూసినప్పుడు సర్వీస్ ప్రొవైడర్స్ కు ఇది ఒక మహత్వపూర్ణమైన ఉపశమనాన్ని కలుగజేయనుంది. దీనికి అదనం గా, ఒక వార్షిక కిస్తీ కి సమానమైన ఫినాన్శల్ బ్యాంకు గ్యారంటీ ని జమ చేయాలి అనేటటువంటి నిబంధన ను కూడా తొలగించడమైంది.టెలికమ్ రంగం లో సంస్కరణ ల జోరు ను కొనసాగిస్తోందా అన్నట్లు గా, మంత్రిమండలి 'వ్యాపార నిర్వహణ లో సౌలభ్యం' పరం గా రాబోయే స్పెక్ట్రమ్ వేలం మాధ్యమం ద్వారా వేలందారులు సేకరించే స్పెక్ట్రమ్ కు సంబంధించి అనేక ప్రగతిశీల ఐచ్ఛికాల ను ప్రకటించింది. మొట్టమొదటిసారి గా, సఫల వేలందారు సంస్థ లు ముందస్తు చెల్లింపు జరపాలి అనేటటువంటి ఒక విధియుక్త నియమం అంటూ ఏదీ ఉండబోదు. స్పెక్ట్రమ్ కోసం చెల్లింపుల ను 20 సమాన వార్షిక కిస్తీ ల రూపం లో చెల్లించవచ్చును, వీటిని ప్రతి సంవత్సరం లో ఏడాది ఆరంభంలో అడ్వాన్స్ రూపం లో చెల్లింపు జరపవలసివుంటుంది. ఇది నగదు ప్రవాహాల తాలూకు అవసరాల ను గణనీయం గా సడలిస్తుందని, అంతేకాక ఈ రంగం లో వ్యాపార నిర్వహణ సంబంధి వ్యయాన్ని తగ్గించగలదని అపేక్షించడమైంది. వేలందారు సంస్థల కు మిగతా కిస్తీలకు సంబంధించినంతవరకు ఎటువంటి భవిష్యత్తు లావాదేవీలు జరపకుండానే 10 సంవత్సరాలు గడచిన తరువాత స్పెక్ట్రమ్ ను వదులుకొనే ఐచ్ఛికాన్ని ఇవ్వడం జరుగుతుంది.

5జి సేవల ప్రారంభాని కి వీలు గా తగినంత బ్యాక్ హాల్ స్పెక్ట్రమ్ లభ్యత కూడా అవసరం. బ్యాక్ హాల్ డిమాండు ను నెరవేర్చడం కోసం, మంత్రివర్గం టెలికం సర్వీస్ ప్రొవైడర్స్ కు ఇ-బ్యాండ్ లో ప్రత్యేకంగా 250 మెగాహెర్ట్ జ్ (ఎమ్ హెచ్ జడ్) సామర్థ్యం కలిగి ఉండే రెండు కేరియర్స్ ను తాత్కాలికం గా కేటాయించాలి అని మంత్రిమండలి నిర్ణయించింది. 13, 15,18 మరియు 21 గిగాహెర్ ట్ జ్ (జి హెచ్ జడ్) బ్యాండ్ లో ప్రస్తుత ఫ్రీక్వెన్సీ బ్యాండ్ లో సాంప్రదాయక మైక్రో వేవ్ బ్యాక్ హాల్ కేరియర్స్ సంఖ్య ను రెండింతలు చేయాలని కూడా మంత్రిమండలి నిర్ణయించింది.

ఆటోమోటివ్ రంగం, ఆరోగ్య సంరక్షణ రంగం, వ్యవసాయ రంగం, శక్తి రంగం, ఇంకా ఇతర రంగాల లో మెషీన్ టు మెషీన్ కమ్యూనికేశన్స్, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) ఆర్టిఫిశియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ల వంటి ఇండస్ట్రీ 4.0 సేవల లో మరిన్ని నూతన ఆవిష్కరణల ను ప్రోత్సహించడం కోసం ప్రైవేట్ కేప్టివ్ నెట్ వర్క్ లను అభివృద్ధి పరచాలని మరియు వాటి ని స్థాపించాలని కూడా మంత్రిమండలి నిర్ణయించింది.

## కొంప ముంచిన ట్రైన్ టిక్కెట్ -రూ.2కోట్లు పోయాయ్




న్యూఢిల్లీ, జూన్ 16:ఓ వ్యక్తి రూ. 2కోట్ల రూపాయలతో ట్రైన్ ఎక్కాడు.. అంత డబ్బు ఉందన్న కంగారులో ట్రైన్ టిక్కెట్ కొనలేదు. దాంతో పోలీసులకి అడ్డంగా దొరికడమే కాదు..అతని దగ్గర వున్న నగదుని వారికి సమర్పించుకోవాల్సి వచ్చింది. రాజస్థాన్‌లోని సుంత్రా జిల్లా జాలోర్ తాలుకా వారన్వా గ్రామానికి చెందిన జెన్ సింగ్ అలియాస్ మనోహర్ సింగ్ .. ముంబైలోని ఛత్రపతి శివాజి టెర్మినస్ నుంచి మంగళూరు వెళ్లే రైలు ఎక్కాడు. రైలు మహారాష్ట్ర సరిహద్దు దాటింది. అంతలోనే టీసీ వచ్చాడు.. అందరిని టికెట్ చూపించమని అడిగాడు.. జైన్ సింగ్ దగ్గర టికెట్ లేకపోవడంతో.. లంచం ఇచ్చేందుకు ప్రయత్నించాడు. జైన్ సింగ్ ప్రవర్తన ఏదో తేడాగా అనిపించి? టికెట్ కలెక్టర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌కు సమాచారం ఇచ్చాడు. ఆ తర్వాత రైల్వే ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్ రాణా రైలు ఎక్కి.. జన్‌సింగ్ వద్దకు వెళ్లాడు. టికెట్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించాడు. అతడు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో.. పోలీసులకు అనుమానం వచ్చింది.

బ్యాగ్‌లో ఏమున్నాయని అడిగితే.. బట్టలు తప్ప ఏమీ లేవని సమాధానం చెప్పాడు. కానీ పోలీసులు నమ్మలేదు. బ్యాగ్ తెరిచి చూస్తే.. అందులో నోట్ల కట్టలు కనిపించాయి. మొత్తం రూ.2 కోట్ల నగదు ఉందని పోలీసులు తెలిపారు. అవి కూడా.. అన్నీ రూ.2వేల నోట్లే. ఆ డబ్బునంతా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైలు కర్వార్‌లోని శిరవాడ రైల్వే స్టేషన్ చేరుకున్న తర్వాత.. రైల్వే పోలీసులు అతడిని స్థానిక పోలీసులకు అప్పజెప్పారు. ఆ డబ్బు ఎక్కడిది అని పోలీసులు అడగ్గా.. అదంతా హవాలా డబ్బుని.. మంగళూరులో ఓ వ్యక్తికి ఇచ్చేందుకు తీసుకెళ్తున్నాడని తెలిసింది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతడు ఇచ్చిన వివరాల ఆధారంగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. చిన్న తప్పుకు మొత్తం ఆగం ఆగమైంది.. మనోడు..ట్రైన్ ఎక్కేప్పుడే.. టికెట్ తీసుకుని ఉంటే..ఇంత సీన్ జరిగేది కాదు కదా..

## బైజూస్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం - నా జీవితంలో అత్యంత ముఖ్యమైన రోజు-సీఎం జగన్

అమరావతి, జూన్ 16:బైజూస్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఏడాది 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ఉండనుంది. అలాగే 4-10తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ఉండనుందని సీఎం జగన్ తెలిపారు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ నుండి ఆయన మాట్లాడారు. తన జీవితంలో నేడు అత్యంత ముఖ్యమైన రోజని జగన్ తెలిపారు..వచ్చే ఏడాది నుంచి బైజూస్ కంటెంట్ తో పుస్తకాలు రానున్నాయని చెప్పారు. చర్చల ఫలితంగా.. ఇవాళ బైజూస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఇప్పటివరకూ కొందరికే పరిమితమైన ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విద్య ఇకపై ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు కూడా అందుబాటులోకి రానుంది. ఏడాదికి కనీసం రూ.20వేల నుంచి రూ.24వేలు చెల్లిస్తేకాని 'బైజూస్' ఇ? తరగతులు విద్యార్థులకు అందుబాలోకి రావు. అలాంటి నాణ్యమైన విద్య ఇప్పుడు ప్రభుత్వ స్కూళ్లలోని పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. పేదరికం అన్నది నాణ్యమైన చదువులకు అడ్డం కాకూడదనే సంకల్పంతో వైఎస్ .జగన్ సర్కార్ ఈ భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.క్లాస్ లలో టీవీల ద్వారా బైజూస్ కంటెంట్ పాఠాలు రానున్నాయి.





## వరంగల్ పోలీస్ అధ్వర్యంలో సైక్లోథాన్ వరంగల్-2022




వరంగల్, జూన్ 16:అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ పోలిసుల అధ్వర్యంలో ఈ నెల 26వ తేదిన సైక్లోథాన్ వరంగల్ 2022 పేరుతో సైక్లింగ్ పోటీలను నిర్వహించబడుతోందని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఈ సైక్లోథాన్ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగంతో అక్రమ రవాణా పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆలోచనలకై సైక్లింగ్ వ్యాయామం ఏవిధంగా దోహదపడుతుందో యువతను ఆలోచింపజేసే రీతిలో సైక్లోథాన్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి ప్రారంభమయ్యే ఈ సైక్లోథాన్ పోటీలు 25 కిలో మీటర్ల పుల్ రేస్, 15 కిలో మీటర్ల ఫన్ రేస్, 5 కిలో మీటర్ల కిడ్స్ రేస్ కు సంబందించి మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతుంది. ఈ పోటీలకు అంతర్జాతీయ సైక్లిస్ట్ రాహుల్ మిశ్రాతో పాటు ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన సైక్లిస్ట్ లకు నగదు పురస్కారలు అందజేయబడుతాయని. ఈ పోటీల్లో పాల్గొనే ఔత్సాహికులు ముందుగా 8142111145 నంబర్ కు గూగుల్ పే ద్వారా 199 రూపాయల రుసుము చెల్లించి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయుంచుకోవాల్సి వుంటుందని. ఈ పోటీలకు అన్ని వయస్సుల వారు ఉత్సాహం పాల్గోని..మాదకద్రవ్యాల నియంత్రణకై పోలీసులు సాగిస్తున్న పోరాటంకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## జూన్ 30 లోపు లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి : టీటీడీ

తిరుమల, జూన్ 16: తిరుమలలోని దుకాణదారులు, హాకర్లు, బాలాజి నగర్‌లోని అద్దెదారులు జూన్ 30వ తేదీలోపు లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని, అదేవిధంగా వారసులు/కొనుగోలుచేసిన వారు(పర్చేజర్లు) లైసెన్సులు బదిలీ చేసుకోవాలని టీటీడీ తెలిపింది. దీనికి సంబంధించి ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు టీటీడీ రెవెన్యూ విభాగం సూచించిన పత్రాలను జతపరిచి సమర్పించాల్సి ఉంటుంది. జూన్ 30వ తేదీ తరువాత వచ్చే విజ్ఞప్తులు స్వీకరించబడవు. గడువులోపు లైసెన్సులు రెన్యువల్ గానీ, బదిలీ గానీ చేసుకోని పక్షంలో అలాంటి దుకాణాలను ఆక్రమణలుగా భావించి లైసెన్సులు రద్దు చేసి స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ఒరిజినల్ లైసెన్సుదారులు, లైసెన్సుదారుల వారసులు, ఒరిజినల్ లైసెన్సులు గల దుకాణాలు కొనుగోలు చేసినవారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని టీటీడీ సూచించింది.



# మూడో రోజు కూడా కొనసాగుతున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన




హైదరాబాద్, జూన్ 16:బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన మూడో రోజుకు చేరింది. విద్యార్థులతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ బుధవారం రాత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈరోజు నుంచి విద్యార్థులు యథావిధిగా కాలేజీలో తరగతులకు హాజరవుతారని చెప్పుకొచ్చారు. కానీ బాసర ట్రిపుల్ ఐటీలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. విద్యార్థులు రాత్రి వానలో తడుస్తూనే తమ నిరసన కొనసాగించారు. ఈరోజు గురువారం కూడా ఆందోళన కొనసాగిస్తూనే ఉన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే దాకా ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు విద్యార్థులు. ట్విట్టర్ ద్వారా మంత్రులు చేసిన రిక్వెస్ట్‌ను స్టూడెంట్స్ తిరస్కరించారు.

నిన్న రాత్రి భారీ వర్షంలోనూ విద్యార్థులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మరోపక్క విద్యార్థుల ఆందోళనకు మద్దతు పెరుగుతోంది. విద్యార్థి సంఘాల నాయకులతో పాటు.. రాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ చీఫ్ , ఇతర పార్టీల నేతల సంఘీభావం ప్రకటించారు. గురువారం ఉదయం కూడా విద్యాలయం గేట్ వద్ద విద్యార్థులు బైఠాయించి ఆందోళనకు దిగుతున్నారు. మూడో రోజూ కూడా ప్రశాంతంగా తమ ఆందోళన కొనసాగుతుందని విద్యార్థులు ట్విట్టర్ ఖాతా ద్వారా ప్రకటించారు. మరోపక్క విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం తమ బిడ్డలా ఆరోగ్యం ఏమవుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తూ , ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సముద్ర స్నానానికి వెళ్లి చిన్నారులు గల్లంతు.. గుంటూరు జిల్లాలో ఘటన

అమరావతి, జూన్ 16: విహార యాత్రలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబమంతా సరదాగా గడుపుదామని సముద్ర స్నానానికి వెళితే మృత్యువు అలల రూపంలో చిన్నారులను కబలించింది. గర్భ శోకంతో ఆ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలింది. స్థానిక పాండురంగ పేట హిందూ ముస్లిం బజార్ లో నివాసముంటున్న ఓ ముస్లిం కుటుంబం గురువారం 40 మంది సభ్యులతో కలిసి విహార యాత్రకు నిజాంపట్నం సముద్రతీరానికి వెళ్లారు. 4 రోజుల క్రితం ఆ కుటుంబంలో వివాహం జరగడంతో దూర ప్రాంతం నుండి చాలామంది బంధువులు పెళ్ళికి హాజరై, వివాహానంతరం సరదాగా గడుపుదామని సముద్ర స్నానానికి బయలుదేరారు. స్నానం చేసే సమయంలో అలల రూపంలో వచ్చిన మృత్యువు నలుగురు చిన్నారులను మింగేసింది.

గజ ఈతగాళ్లు, కోస్ట్ గార్డ్ సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ చిన్నారులను కాపాడలేకపోయారు. చనిపోయిన నలుగురిలో రెండు మృతదేహాలు లభ్యం కాగా ఇద్దరు గల్లంతయ్యారు. మృతి చెందిన వారు సుల్తానా (12), అసద్ ఖాన్ (10), మహెజబీన్ (8), షాహిద్ (6) గల్లంతైన వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారుల మృతితో వివాహం జరిగిన ఇంట విషాదం అలుముకుంది.

# ఎస్ఐ చొక్కా పట్టుకున్న రేణుకా చౌదరి

హైదరాబాద్, జూన్ 16: హైదరాబాద్ లోని ఖైరతాబాద్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈడీ వేధింపులకు నిరసనగా చలో రాజ్ భవన్ కు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఖైరతాబాద్ సర్కిల్ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా చేరుకుంటున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను రాజ్ భవన్ కు వెళ్లనీయకుండా బారికేడ్లను అడ్డుపెట్టారు. దీంతో ఖైరతాబాద్ లో కాంగ్రెస్ నేతల ఆందోళన ఉద్రిక్తతకు దారి తీశాయి. అయితే ఈ నేపథ్యంలో జరిగిన వాగ్వాదాల సమయంలో కాంగ్రెస్ నేత బట్టి విక్రమార్క డీసీపీ జోయల్ డేవిస్ చొక్కా పట్టుకోగా, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి ఎస్ఐ కాలర్ పట్టుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలపై పోలీసులు సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ నేతలపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాదు.. రేవంత్ రెడ్డి తో పాటు భట్టి విక్రమార్క, రేణుకా చౌదరిలపై పోలీసులు కేసు నమోదు చేయనున్నారు. ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆ ఏటీఎంలో రూ. 500 విత్‌డ్రా చేస్తే రూ.2,500.. బారులు తీరిన జనాలు

నాగ్‌పూర్, జూన్ 16: ఓ వ్యక్తి నగదు విత్ డ్రా చేసుకునేందుకు ఏటీఎంకు వెళ్లాడు. కానీ ఆయన కోరుకున్న నగదు కంటే ఐదు రెట్లు అధికంగా నగదు విత్ డ్రా అయింది. దీంతో ఆశ్చర్యపోయిన సదరు వ్యక్తి.. మళ్లీ అదే ప్రయత్నం చేశాడు. మళ్లీ ఐదు రెట్లు అధికంగా నగదు వచ్చింది. ఈ విషయం జనాలకు తెలియడంతో.. ఆ ఏటీఎం వద్ద నగదు విత్ డ్రా చేసుకునేందుకు బారులు తీరారు.

మహారాష్ట్ర నాగ్‌పూర్ జిల్లాలోని ఖపర్‌ఖేడా పట్టణంలోని ఓ ఏటీఎం వద్దకు నగదు విత్ డ్రా చేసుకునేందుకు ఓ వ్యక్తి వెళ్లాడు. అతనికి రూ. 500 అవసరం ఉండటంతో.. అంతే నగదు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. కానీ రూ. 500లకు బదులుగా రూ. 2,500 వచ్చాయి. మళ్లీ రూ. 500 విత్ డ్రా చేశాడు. మళ్లీ రూ. 2,500 వచ్చాయి. ఈ విషయాన్ని ఆ వ్యక్తి అక్కడున్న వారికి చెప్పడంతో క్షణాల్లోనే వందల మంది ఏటీఎం వద్ద గుమిగూడారు. నగదు విత్ డ్రా చేసుకునేందుకు బారులు తీరారు.

ఈ విషయం పోలీసులకు చేరడంతో.. హుటాహుటిన ఆ ఏటీఎం వద్దకు చేరుకున్నారు. ఏటీఎంను మూసివేయించారు. బ్యాంకు అధికారులకు సమాచారం అందించారు పోలీసులు. సాంకేతిక సమస్యల కారణంగానే విత్ డ్రా చేసిన నగదు కంటే ఎక్కువగా వస్తుందని బ్యాంకు అధికారులు వెల్లడించారు.



# క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలుచేయాలి : కేంద్ర మంత్రి డా. ఎల్. మురుగన్

న్యూఢిల్లీ, జూన్ 16:క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ, మత్స్య, పశు సంవర్ధక శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్ అధికారులను ఆదేశించారు.

కాకినాడ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. బుధవారం ఉదయం కాకినాడ నగరపాలక సంస్థలోని 26వ వార్డులో స్వచ్ఛ భారత్ లో భాగంగా సచివాలయాన్ని మంత్రి శుభ్రం చేశారు. స్థానిక నాగరాజుపేట లోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసారు. ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

కాకినాడ స్మార్ట్ సిటీ కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ ని సందర్శించిన మంత్రికి, స్మార్ట్ సిటీస్ మిషన్ (ూఅఓ) నిధుల వినియోగం పై జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. స్మార్ట్ సిటీస్ మిషన్ (ూఅఓ) నిధులు సమర్థవంతం గా వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మొక్కని నాటారు.

కాకినాడ నగర పాలక సంస్థ పరిధి లోని 36వ వార్డులో వార్డు సచివాలయాన్ని సందర్శించిన మంత్రి అధికారులతో మాట్లాడారు. రెల్లిపేట లోని 31వ వార్డులో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ని సందర్శించి ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రజలకు లభిస్తున్న సేవల గురించి వివరించారు. ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకం అమలవుతున్న విధానాన్ని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మహిళ మరియు శిశు అభివృద్ధి శాఖ అమలు చేస్తున్న పథకాలను సమగ్రంగా వినియోగించుకోవాలన్నారు.

సామర్లకోట మండలం, ఉండూరు గ్రామంలో "రైతు భరోసా" కేంద్రాన్ని సందర్శించిన మంత్రి లబ్దిదారులతో మాట్లాడారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులు లబ్దిపొందాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు అందిస్తున్న ఎరువులు, క్రిమిసంహారక మందుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సామర్లకోట మండలం, హౌసింగ్ కాలనీ లో నిర్మించిన మోడల్ హౌస్ ని మంత్రి సందర్శించారు. "పీఎంఏవై" (అర్బన్) పథకం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అర్హులైన అందరికి గృహాలను అందిస్తోందన్న మంత్రి, ఈ పథకం ద్వారా గృహాలు పొందిన లబ్దిదారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ప్రసంగించారు.

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతీ ఇంటికీ సురక్షితమైన మంచినీటిని కుళాయిలు ద్వారా అందజేయడం జరుగుతోందన్నారు.కోవిడ్ మహమ్మారి సమయం లో సైతం జన్-ధన్ ఖాతా దారులందరికీ మూడు పర్యాయాలు రూ. 500 చొప్పున రూ.1500 కేంద్ర ప్రభుత్వం అందచేసిందన్నారు.

ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు రాయతీలో గ్యాస్ సిలండర్లు అందజేయడం జరుగుతోందన్నారు.

ఈ పర్యటనలో మంత్రితో పాటు కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్, కాకినాడ అర్బన్ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ కృతికా శుక్లా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న అగ్నివీరులను సీఏపీఎఫ్, అస్సాం రైఫిల్స్‌లో నియమించుకోవాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ణయం

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'అగ్నిపథ్ స్కీమ్'ను ప్రకటించిన నేపథ్యంలో, సీఏపీఎఫ్‌లు, అస్సాం రైఫిల్స్‌లో నియామకం కోసం ఈ పథకం కింద నాలుగేళ్లు పూర్తి చేసుకున్న అగ్నివీర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేడు నిర్ణయించింది.యువత ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న దార్శనికతతో కూడిన, స్వాగతించే నిర్ణయమే 'అగ్నిపథ్ యోజన' అని కేంద్ర హోంమంత్రి కార్యాలయం ట్వీట్‌లో ద్వారా పేర్కొంది. సీఏపీఎఫ్‌లు, అస్సాం రైఫిల్స్‌లో నియామకం కోసం ఈ పథకం కింద నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన అగ్నివీర్లుకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో 'అగ్నిపథ్ యోజన' కింద శిక్షణ పొందిన యువత దేశ సేవకు, భద్రతకు దోహదపడతారని కేంద్ర హోం మంత్రి కార్యాలయం పేర్కొంది. నేటి నిర్ణయం ఆధారంగా ఒక వివరణాత్మక ప్రణాళికను సిద్ధం చేయడం ప్రారంభించబడింది.

# రూ. 120 కోట్ల నిధులతో అనంతపురంలో సూపర్ స్పెషాలిటీ : కేంద్ర మంత్రి శోభా కరంద్లజే

న్యూఢిల్లీ, జూన్ 16:అనంతపురంలో 120 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులను వ్యయం చేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే అన్నారు.

బుధవారం అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఆమె సందర్శించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, కన్సోల్ గదిని, మొదటి అంతస్తులో ఐసీయూ కాంప్లెక్స్, రెండవ అంతస్తులో నాడీ శస్త్రచికిత్స ఐపీ వార్డు, తదితర విభాగాలను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఐసీయూ, సాధారణ వార్డులలో చికిత్సపొందుతున్న రోగులతో వైద్య సేవల పట్ల కేంద్ర మంత్రి ఆరా తీశారు. రోగులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, భోజనం అందిస్తున్నారా, వార్డులను శుభ్రం చేశారా, ఇక్కడ వైద్య సేవలు అందించేందుకు ఏమైనా డబ్బులు ఇచ్చారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అందుతున్న వైద్యసేవలు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా వైద్య సేవలు అందిస్తున్నారని రోగులు కేంద్ర మంత్రికి తెలిపారు.

అంతకుముందు కేంద్ర సహాయ మంత్రికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ కరోనా సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. కరోనా వేళ తొలుత మాస్కులు గురించి ఎవరికి తెలియవని, ఆ సమయంలో తొలిసారిగా మాస్కులు చూడడం, ధరించడం జరిగిందన్నారు. కరోనా సోకిన తొలినాళ్లలో మనదేశంలో మాస్కులు తయారీ కూడా లేదని, అలాంటి స్థితి నుంచి విదేశాలకు సైతం మాస్కులను ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ఆస్పత్రుల్లో వెంటిలేటర్లు చాలా తక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, దేశంలో ఉన్న జనాభాకు తగ్గట్టుగా వెంటిలేటర్లు ఏర్పాటు చేయడం చాలా కష్టంగా ఉండేదన్నారు. కరోనా సమయంలో అనంతపురం జిల్లాలో కూడా 1,600 మంది రోగులు చనిపోవడం జరిగిందన్నారు. అలాంటి క్లిష్టపరిస్థితుల్లో ఆస్పత్రులను బలోపేతం చేయడమే మార్గమని ప్రధానమంత్రి నరేంద్రమోడి నిర్ణయించడం జరిగిందని, ఎక్కువ శాతం వెంటిలేటర్లు ఆస్పత్రులకు సరఫరా చేయడం, అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని పెంచడం, బెడ్ల సామర్థ్యాన్ని పెంచేలా ప్రధాని చర్యలు తీసుకున్నారన్నారు. అందులో భాగంగానే వెనుకబడిన అనంతపురం జిల్లాలో ప్రధానమంత్రి స్వస్థ సురక్ష యోజన – 3 (పిఎంఎస్ఎస్ వై – 3) కింద సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేశామని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 120 కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో హృద్రోగ బాధితులకు కార్డియాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ తదితర సేవలను అందించడం జరుగుతోందన్నారు. ఇలాంటి ఆసుపత్రిని సందర్శించడం తనకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఇక్కడ చికిత్సపొందుతున్న రోగులలో తాను మాట్లాడటం జరిగిందన్నారు. ఇక్కడ ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా ఉచితంగానే వైద్య సేవలు పొందుతున్నామని తనకు తెలియజేశారన్నారు. ఈ ఆస్పత్రిలో భోజనం మొదలుకుని మందులు, ఆపరేషన్లు, చికిత్స పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారన్నారు. ఈ ఆస్పత్రిలో 120 సాధారణ బెడ్ లు, 40 ఐసీయూ బెడ్లు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ మంచి వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సులు అందుబాటులో ఉండి వైద్య చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఇక్కడ టెక్నీషియన్ల అవసరం ఉందని, వారిని భర్తీ చేసేందుకు జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తాను సూచించడం జరిగిందన్నారు. ఉచితంగా మందులు, భోజనం, వైద్యసేవలు, ఆపరేషన్లు, చికిత్స అందిస్తున్న ఇలాంటి ఆసుపత్రిని ఏర్పాటు పట్ల ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ అందుతున్న వైద్యసేవల పట్ల రోగులు సంతోషం వ్యక్తం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆసుపత్రిలో వైద్య బృందమంతా రోగులను చాలా మంచిగా చూసుకుంటున్నారని, అందిస్తున్న వైద్య సేవల పట్ల రోగులు సంతోషం వ్యక్తం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో 10 కోట్ల రూపాయలతో అధునాతనమైన సిటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇలాంటి సాంకేతికత ప్రైవేట్ హాస్పిటల్ లో కూడా లేదన్నారు. ఆ యంత్రం ద్వారా గుండె, తల భాగాలలో ఏర్పడ్డ సమస్యలను గుర్తించడం ద్వారా వైద్య చికిత్సలు అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఈ జిల్లాతోపాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలన్నారు. తాను సిక్కిం, ఒరిస్సా తర్వాత అనంతపురం జిల్లా పర్యటనకు రావడం జరిగిందని తెలిపారు. గురువారం జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

దేశంలో 6 ఎయిమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఆంధ్ర రాష్ట్రంలోని మంగళగిరిలో ఒక ఎయిమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన ఎయిమ్స్ లో ఒక ఏడాది నుండి వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మన శాస్త్రవేత్తలు మనదేశంలోనే కేవలం 11 నెలల వ్యవధిలోనే కరోనా వ్యాక్సిన్ ను తయారు చేయడం జరిగిందన్నారు. ఇలాంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, బయట దేశాల నుంచే వ్యాక్సిన్లు పొందేవారమన్నారు. అలాంటి స్థితి నుంచి ఇతర దేశాలకు సైతం వ్యాక్సిన్ ను ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందన్నారు. మందులతోపాటు వెంటిలేటర్ లను కూడా ఇతర దేశాలకు సరఫరా చేశామన్నారు. దేశంలో కరోనా వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి అందిందన్నారు. ఉచితంగా 180 కోట్ల వ్యాక్సిన్ డోసులను ప్రజలకు అందించామన్నారు. ఇందులో మొదటి డోసు 97 శాతం, రెండవ డోసు 87 శాతం, బూస్టర్ డోస్ 20 కోట్లు అందించామని తెలిపారు. ఎక్కువ శాతం దేశంలో కరోనా వ్యాక్సిన్ అందజేయడం వల్ల ఇతర దేశాలతో బేరీజు వేసుకుంటే భారత దేశంలో కరోనా మరణాలు తక్కువగా నమోదయ్యాయన్నారు. గత ఏడాది కరోనా వ్యాక్సిన్ మరియు రీసెర్చ్ కోసం 35 వేల కోట్ల రూపాయలను బడ్జెట్ లో కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ దిశగా మన దేశం నిలిచిందని, వైద్య శాఖలో డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బందిని ప్రతి జిల్లాలో ఎంత అవసరమో అంత మేరకు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తోడ్పాటు అందించాలన్నారు.

దేశంలో వైద్యులు, వైద్య సిబ్బంది తక్కువగా ఉన్నారని? అందువల్ల ప్రతి రాష్ట్రానికి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక మెడికల్ కళాశాలను కేటాయించిందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. జనాభా అధికంగా ఉన్న భారత దేశంలో ఇలాంటి నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల ఎంతగానో లాభం కలుగుతుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ కరోనా భారి నుండి ప్రజలను రక్షించేందుకు ఎంతగానో కృషి చేశారని... రాష్ట్రాలతో కలిసి కేంద్రం పని చేయాల్సి ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటును రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో చూపించాల్సి ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉందో దాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వచ్చేందుకు దేశ ప్రధాని కృషి చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నీరజ, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ సుధాకర్, ఆర్డీఓ మధుసూదన్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ రాజగోపాల్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మురుగునీటి శుద్ధి కేంద్రాలు.. ఫలించిన మంత్రి పువ్వాడ కృషి



ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ నందు నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ూఖ) ఖమ్మం నగరంకు ఇతర అవసరాల నీటి వనరుగా నిలువనుంది. ఇప్పటి వరకు ఖమ్మం నగరంలో ఉన్న తాగునీటి సమస్యను మిషన్ భగీరథ ద్వారా అధిగమించి తాగు నీరు అవసరాలు తీర్చేందుకు కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తాగు మినహా ఇతర అవసరాల కోసం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో వెలువడుతున్న మురుగును శుద్ధి చేసి ఇతర అవసరాల కోసం నీరును సమకూర్చేందుకు మరో అడుగు ముందుకేశారు. ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ నందు రూ.30కోట్లతో 20 మిలియన్ లీటర్ పర్ డే(ఓఆ) సామర్థ్యం గల (ూఖ) నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ శంకుస్థాపన చేశారు. ఆయా ప్లాంట్ నిర్మాణం అనంతరం ఖమ్మం నగరం నుండి వెలువడే మురుగు నీటిని నిత్యం 20 ఎంఎల్‌డీల మురుగు జలాలను శుద్ధి చేసి నిల్వ ఉంచుతారు. ఇలా శుద్ధయిన నీటిని ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ఉన్న పార్కులు, గార్డెనింగ్‌లు, నర్సరీలు, టాయిలెట్ల నిర్వహణకు వినియోగించనున్నారు. ప్రతి రోజు ఖమ్మం నగరంలో గృహాలు, వాణిజ్య సముదాయాల నుంచి విడుదలయ్యే మురుగును శుద్ధి చేయడం ద్వారా పర్యావరణంకు ఏలాంటి నష్టం కలుగకపోగా భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయి. తాగడానికి మినహా ఇతర అన్ని అవసరాలకు వినియోగించాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. వేసవి కాలంలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో శుద్ధి చేసిన నీరు తరలించేందుకు ఎస్టీపీల వద్ద ప్రత్యేకంగా ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. అక్కడి నుంచి ట్యాంకర్ల ద్వారా ఆయా ప్రాంతాలకు నీటిని తరలించి వినియోగించా లన్నారు. ఇలాంటి ప్రోజెక్ట్ ఖమ్మం లో ఎర్పాటు చేయడానికి సహకరించిన పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# 5వ విడుత గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ప్రారంభం

రంగారెడ్డి, జూన్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ విజయవంతంగా నాలుగు విడుతలను పూర్తి చేసుకుని ఇవాళ ఐదో వసంతంలోకి అడుగుపెట్టింది. ప్రతిష్టాత్మక గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 5వ విడుత కార్యక్రమాన్ని ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జగ్గీ వాసుదేవ్‌తో కలిసి ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండలం గొల్లూరు అర్బన్ ఫారెస్టులో వాసుదేవ్, సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆహ్వానమ్

స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్

సౌజన్యంతో...

జలదంకి పద్మావతి మెమోరియల్ ట్రస్ట్

ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



జలదంకి పద్మావతి స్మారక సాహితీ పురస్కార మహోత్సవమ్

"అర్ధాంగి ప్రత్యేక కథలు" పుస్తకావిష్కరణ

తేది: 19 జూన్ 2022, సమయం: సాయంత్రం 6 గంటలకు

వేదిక: రవీంద్రభారతి, హైదరాబాద్

సాయంత్రం 6 గంటలకు సినీ సంగీత విభావరి

రాత్రి 7 గంటలకు సభాకార్యక్రమం

ముఖ్యఅతిథి :
డా॥ కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్., (విశ్రాంత)
సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

సభాధ్యక్షులు :
డా॥ ఓలేటి పార్వతీశం
విశ్రాంత సంచాలకులు, దూరదర్శన్ కేంద్రం, హైదరాబాద్

గ్రంథ స్వీకర్త :
శ్రీమతి లతా రమణ
(డా॥ కె.వి. రమణాచారి, ఐ.ఎ.ఎస్. (విశ్రాంత) గారి సహధర్మచారిణి)

విశిష్ట అతిథి :
శ్రీ ఆర్. నారాయణమూర్తి
ప్రముఖ సినీ నటులు, నిర్మాత, రచయిత, దర్శకులు

ఆత్మీయ అతిథి :
శ్రీమతి ఈదా నిర్మల
గౌరవ అధ్యక్షులు, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్

గౌరవ అతిథులు :
శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి, M.Tech.
మాజీ శాసన సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త

శ్రీ గంగలపూడి గిరిధర్ రెడ్డి
ట్రాన్స్‌కో కాంట్రాక్టర్

ప్రత్యేక అతిథులు :
శ్రీ సుద్దాల అశోక్‌తేజ, ప్రముఖ సినీ గేయ రచయిత
శ్రీ ఎం. దివాకర బాబు, ప్రముఖ నాటక, సినీ రచయిత
శ్రీ వై. ఎస్. కృష్ణేశ్వరరావు, ప్రముఖ నాటక, సినీ రచయిత, నటులు
శ్రీమతి అనురాధా ఉమర్జి, ప్రధాన కార్యదర్శి, తెలుగు సినీ రచయితల సంఘం
శ్రీ వి.ఎన్. ఆదిత్య, ప్రముఖ సినీ రచయిత, దర్శకులు
శ్రీ తోట వేణుగోపాల్, ప్రముఖ సినీ రచయిత, దర్శకులు
శ్రీ ఆనంద చక్రపాణి, ప్రముఖ సినీ నటులు
శ్రీ ఆర్.పి. పట్నాయక్ ప్రముఖ సినీ సంగీత దర్శకులు
శ్రీ మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత
శ్రీ పెద్దూరి వెంకట దాసు, ప్రముఖ కవి, కథా రచయిత
శ్రీ దగ్గుమాటి పద్మాకర్, ప్రముఖ కథా రచయిత
శ్రీ రాచకొండ రమేష్, ప్రముఖ మీడియా జర్నలిస్ట్

నాటక, సినీ రంగాలలో నేను రచయితగా ఎదగడానికి నిరంతరం సహకరించిన నా సహధర్మచారిణి జలదంకి పద్మావతి క్యాన్సర్ వ్యాధితో 2018 ఆగస్టులో మరణించారు. సాహితీ రంగంలో అయినా ఆమెను చూసుకోవాలన్న చిన్న ఆశతో ఆమె జ్ఞాపకార్థం "అర్ధాంగి" కథాంశంతో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో నిర్వహించిన కథల పోటీలో పాల్గొని, బహుమతులు అందుకొని



అర్ధాంగి కథాసంకలనంలో చోటు దక్కించుకున్న 25 మంది కథా రచయితలకు, రచయిత్రులకు నా అభినందనలు తెలియజేస్తూ ...

నమస్సుమాలతో...
జలదంకి సుధాకర్

అర్ధాంగి
ప్రత్యేక కథల రచయితలు, రచయిత్రులు

సి.హెచ్. శివరాం ప్రసాద్
చంద్రశేఖర అజాద్
కళాగోపాల్
మద్దాలి ఉషాగాయత్రి
రేణుక పెళ్ళూరు
రోహిణి వంజారి
కేశిరాజు వెంకట వరదయ్య
సింహప్రసాద్
పెండ్యాల అరవింద్
శైలజా మిత్ర
వసుంధర
పన్నాల సాయిశ్రీ పద్మశ్రీ
వడలి రాధాకృష్ణ
శింగంపల్లి గోపాలకృష్ణమూర్తి
గంటి భానుమతి
పెబ్బిలి హైమావతి
పి.వి.ఆర్. శివకుమార్
పుష్పాల కృష్ణమూర్తి
వాడ్రేవు సుందరరావు
రమాదేవి బాలబోయిన
డాక్టర్ చెళ్ళపిళ్ళ సూర్యలక్ష్మి
శరత్ చంద్ర
డాక్టర్ శ్రీదేవి శ్రీకాంత్
చాగంటి ప్రసాద్
సరస్వతి కరవది

13

**మానస పెళ్ళి చూపుల తర్వాత ఎంఈవో సత్తయ్య ఆర్‌డీవో వెంకటేశంకు రెండుసార్లు ఫోన్ చేశాడు. "బిజీలో వున్న. దయాకర్‌ను ఇంకా కనుక్కోలేదు. నేనే ఫోన్ చేస్త" అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. దయాకర్ మానసను చూసి వెళ్లాక ఏ విషయం తెలియలేదు. మాధవి ఈ సస్పెన్స్‌ను భరించలేక పోతోంది.**

మానస తల్లి మాధవి అన్నయ్యా...! ఒకసారి వెళ్లి కలిసి సంబంధం ఖాయం చేసుకొని వస్తే మంచిదని కోరడంతో వీలు చేసుకొని ఆఫీసు పని కూడా కలుపుకొని పొద్దున్నే బయల్దేరాడు ఎంఈవో సత్తయ్య. అప్పటికే ఆర్‌డీవో వెంకటేశం తన ఇంట్లో క్యాంప్ క్లర్క్ కూర్చుండే ఆఫీసు రూంలోకి వచ్చి కూర్చున్నాడు

"నమస్తే ఆర్‌డీవో సాబ్" అంటూ పలకరించాడు సత్తయ్య.

"నువ్వు ఇంట్లోకి పో. అరగంట ఆగి వస్త" అంటూ సత్తయ్యను సంబోధిస్తూ చూశాడు ఆర్‌డీవో వెంకటేశం.

సత్తయ్య లోపలి గదిలోకి వెళ్లాడు. దయాకర్ ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. వాణి కిచెన్‌లో ఏదో టిఫిన్ చేస్తోంది.

"వాణి బాగున్నవా?" అంటూ పలకరించాడు సత్తయ్య.

"నమస్తే అన్నయ్యా! ఎప్పుడు వచ్చింద్రు. కూర్చోండి. టిఫిన్ చేస్తున్న." అంది వాణి.

టీపాయ్ మీద వున్న తెలుగు, ఇంగ్లీష్ దిన పత్రికలు తిరగేస్తూ సోఫాలో కూర్చున్నాడు సత్తయ్య.

ఫోన్‌లో మాట్లాడుతూనే "నమస్తే అంకుల్" అంటూ దయాకర్ విష్ చేశాడు. ప్రతి నమస్కారం చేశాడు సత్తయ్య. వాణి టీ తెచ్చి ఇచ్చి "ఇవ్వాళ సార్ టూర్ పోతున్నరు" అంటూ గుర్తు చేసింది. ఆఫీసు రూం నుండి మాటలు వినిపిస్తుంటే చెవి అటు పెట్టాడు ఎంఈవో సత్తయ్య.

ఎవరో వున్నారు. వెంకటేశం వారితో ఏదో మాట్లాడుతున్నాడు. వాళ్లు ఏదో బతిమిలాడుతున్నారు. దండం పెడుతున్నారు.

"చెట్టంత కొడుకు పాము కుట్టి చచ్చిపోయిండు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుండ్రి సార్. చాలా పేదోడు" అంటూ సర్పంచ్ తాను వెంట తెచ్చిన అతని తరఫున మాట్లాడుతున్నాడు.

"పాము కుట్టి చనిపోతే అయిదు వేల రూపాయలు ఇప్పిస్త. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఆలోచిస్త. మీ ఎండీవోకు లెటర్ రాస్త." అన్నాడు వెంకటేశం.

"మీ దయ. మీ కాల్మొక్తా సార్. ఎట్లనన్నా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించుండ్రి." అంటూ టేబుల్ కింద వున్న కాళ్లు పట్టుకోబోయాడు అతను.

కాళ్లు వెనక్కి జరుపుకున్నాడు వెంకటేశం. "నీ బాంచెన్... నీ కాల్మొక్తా... మీ దయ... ఈ మాటలు మానెయ్." కోపంగా అన్నాడు వెంకటేశం. మళ్లీ తనే ఓపిక తెచ్చుకొని సముదాయించాడు.

"యాక్సిడెంట్ కింద ఇన్స్యూరెన్స్‌కు రాస్తే యాభైవేల రూపాయలు రావచ్చు. పాముకాటుతో చనిపోవడం యాక్సిడెంట్‌గా లెక్కిస్తరు. అందుకని పైకి రాస్త. ఇందిరమ్మ ఇళ్లు ఇదివరకే శాంక్షన్ అయిపోయినై. అయినా కలెక్టర్‌కు స్పెషల్ కేసుగా రాస్త. తప్పకుండా శాంక్షన్ చేయవచ్చు." అన్నాడు వెంకటేశం.

"మంచిది దొర" అంటూ మళ్లీ రెండు చేతులా దండం పెట్టాడు అతడు.

కోపం పోయి వెంకటేశంకు 'దొర' అని సంబోధించడంతో నవ్వు వచ్చింది. ఈ మనుషులు ఇంకా ఎప్పుడు మారతారో! డిమాండ్ చేసి ఎప్పుడు అడుగుతారో! మనసులో అనుకున్నాడు. వెంట వచ్చిన సర్పంచ్‌తో అదే మాట అన్నాడు.

"ఏదో సార్. అలవాటు. పెద్దవాళ్లను అట్లా సంబోదిస్తే మనసు కరుగుతదని అనుకుంటరు."

"మనసు కరుగుడా పాడా! చెయ్యదల్చుకున్నోడు ఎట్లయినా చేస్తడు. చేయడం ఇష్టం లేని వాడు కాల్లు మొక్కినా చేయడు. ధైర్యంగా అడిగితే కాస్త భయపడైనా చేస్తడు. అంతేగాని దండం పెడితే ఈ కాలంలో గోచిలో వేసుకుపోతరు. ఇంకా హీనంగా చూస్తరు. ఆత్మవిశ్వాసం చంపుతరు." అన్నాడు వెంకటేశం.

"అందరూ మీ తీరుగా వుంటరా సార్. మూడు రోజుల నుంచి ఆఫీసుకు వస్తున్న. నన్ను మీ దగ్గరికి రానీయలేదు. బయట నిలబడుపో అని నూకేసింద్రు." అంటూ కాస్త ధైర్యంగా నోరు విప్పాడు అతను.

"అందుకే సార్ ఇవాళ నన్ను వెంట తీసుకొని వచ్చిండు." అన్నాడు సర్పంచ్.

"సరే! తప్పకుండా చూస్త. రేషన్ కార్డు వుంది కదా! బహుశా ఎండీవో శాంక్షన్ చేస్తడనుకుంటా! ఎండీవో మీరు చెపితే కాదనడుకదా" అంటూ సర్పంచ్ వైపు సాభిప్రాయంగా చూశాడు వెంకటేశం.

"మీరు లెటర్ రాస్తే వెయిట్ వుంటుంది సార్!" అన్నాడు సర్పంచ్.

'లోపలి మనిషి' నవలలోలాగ సజీవ పాత్రలను కలగా పులగం చేసిన చిత్రణ. కొన్ని ఊహాత్మక పాత్రలు. కొన్ని ఆదర్శ పాత్రలు. వీటిక్కూడా మూలరూపాలు... లేకపోలేదు" అని రచయిత బి.యస్. రాములు అన్నారు. ఆలోచింపజేసి, చైతన్య పరచే ఈ 'చూపు' నవలను ప్రతిరోజు నేటినిజం పాఠకులకోసం...

– సంపాదకులు.






– బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి చైర్మన్, బీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

## ప్రయత్నం

"సీసీ వచ్చినంక లెటర్ ఇస్త. అంతదాకా వరండాలో కూర్చోండి" అంటూ నవ్వాడు వెంకటేశం.

వాళ్లు అలా బయటకు తలుపు తీశారో లేదో మరో ఇద్దరు లోపలకు వచ్చారు.

"నమస్కారం సార్" అంటూ నిలబడ్డారు.

"నమస్కారం. కూర్చోండి." అంటూ కుర్చీల వైపు చూపించాడు వెంకటేశం.

"పొద్దున్నే ఇంటికి వచ్చింద్రు. ఆఫీసులో కలవచ్చు కదా" మళ్లీ అన్నాడు ఆర్డీవో వెంకటేశం

"పర్సనల్ సార్. నేను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుందామనుకుంటున్న. నాకు వీఆర్ఎస్ ఇప్పించండి సార్." అంటూ బతిమాలాడిండు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న లచ్చయ్య. లచ్చయ్య వెంట వచ్చింది అతని కొడుకే. పేరు గంగాధర్.

"మీకు మొన్ననే చెప్తి గదా! మెడికల్ గ్రౌండ్‌లో రిటైర్మెంట్ తీసుకోవడం దేనికి? ఏం లాభం? అయిదేళ్ల ముందు రిటైర్మెంట్ తీసుకుంటే ఎంత నష్టమో మొన్ననే చెప్తి కదా! ఇంకొక్క రెండేళ్లయితే నీకు ఎంఆర్‌వో ప్రమోషన్ వస్తది. ఎంఆర్‌వోగా రిటైర్ అయితే గెజిటెడ్‌గా రిటైరైనట్టు" అంటూ సముదాయించాడు వెంకటేశం.

లచ్చయ్య వెంకటేశం ఆర్‌డీవో ఆఫీసులోనే పని చేస్తుంటాడు. ఒకసారి తన ఆర్థిక పరిస్థితి చెప్పుకున్నాడు. కొడుకుకు ఉద్యోగం ఎంత అవసరమో విన్నవించుకున్నాడు. వెంకటేశం అదంతా లైట్‌గా తీసుకున్నాడు. దాంతో కొడుకును తీసుకొని ఇంటికాడ బతిమాలదామని వచ్చినట్టున్నాడు. అది గమనించి వెంకటేశం అటునుండి చెప్పుకుంటూ వచ్చాడు.

"చూడు లచ్చన్నా! అయిదు సంవత్సరాల ముందు రిటైర్మెంట్ తీసుకుంటే ఎన్ని ఇంక్రిమెంట్లు లాసో తెలుసా? అయిదేండ్ల తర్వాత రిటైర్ అయితే గ్రాట్యూటీ, పెన్షన్ ఎంత వస్తుందో తెలుసా? ఇప్పుడు నువ్వు రిటైర్మెంట్ తీసుకొని కొడుక్కు ఉద్యోగం ఇప్పిస్తే నీ పెన్షన్, నీ కొడుకు జీతం కలిసి నీ మొత్తం జీతం అంత కూడా రాదు. ఎందుకు రిటైర్మెంట్ తీసుకోవడం..."

...అంటూ ఆర్డీవో వెంకటేశం గంగాధర్ కేసి చూస్తూ సముదా యించాడు...

"గంగాధర్! సివిల్స్ గ్రూప్స్, బ్యాంకు రిక్రూట్‌మెంట్, రైల్వే రిక్రూట్ మెంట్ టెస్ట్‌లు రాయొచ్చుగదా! నాన్నకు ఇంకా రెండేళ్లయితే ఎంఆర్‌వో ప్రమోషన్ వస్తది. ఇప్పుడు రిటైర్మెంట్ తీసుకుంటే పెన్షన్ తక్కువ వస్తుంది. గ్రాట్యూటీ తక్కువ వస్తది. నీకు స్టార్టింగ్ పే కూడా తక్కువ వుంటుంది. పెన్షన్, నీ జీతం కలిసి నాన్న జీతం అంత కూడా రాదు. పైగా నీకిచ్చేది జూనియర్ అసిస్టెంట్ పోస్టు మాత్రమే. ఇప్పుడు టైపు, కంప్యూటర్ నాలెడ్జ్ వుంటే ప్రిఫరెన్స్ ఇస్తున్నరు.

"పాము కుట్టి చనిపోతే అయిదు వేల రూపాయలు ఇప్పిస్త. ఇందిరమ్మ ఇళ్లు అంటే ఆలోచిస్త. మీ ఎండీవోకు లెటర్ రాస్త."

అయినా లచ్చయ్యా! నీకు ప్రమోషన్‌తో పాటు ఈ అయిదేళ్లలో మరో పే రివిజన్ కమిటీ ఎలాగూ వస్తుంది. జీతం పెరుగుతుంది. దాంతో పెన్షన్ కూడా పెరుగుతుంది కదా! ఈ మానవతా దృక్పథంతో చేసే అపాయింట్‌మెంట్ల మీద ఆధారపడకూడదు. మంత్రులు మారినప్పుడల్లా నిర్ణయాలు మార్చుతున్నరు. ఓసారి ఇస్తున్నరు. ఓసారి మధ్యలో తీసేస్తున్నరు. నువ్వు రిటైర్మెంట్ తీసుకున్నంక అపాయిట్‌మెంట్స్ రద్దు చేస్తే రెంటికి చెడిపోతవు...." అంటూ చెప్పుకుంటూ పోయాడు ఆర్డీవో వెంకటేశం

గంగాధర్‌కు ఏం చెప్పాలో తోచక తల వంచుకున్నాడు. తండ్రి లచ్చయ్య ఆర్‌డీవో వెంకటేశం కేసి సాభిప్రాయంగా చూశాడు.

"ఇప్పుడు ఔట్ సోర్సింగ్‌లో పార్ట్‌టైమ్‌గా పని చేయించుకుంటున్నరు. స్కేల్స్ ఇవ్వడం లేదు. సీనియార్టీ కూడా లెక్కించడం లేదు." అంటూ సన్నగా గొణిగాడు గంగాధర్. తండ్రి కన్నా కొడుకు బలవంతమే ఎక్కువ వున్నట్టుగా ఫీలయ్యాడు వెంకటేశం.

"అదేం కాదు. ఈ ఉద్యోగం రోజు రోజుకూ టెన్షన్ ఫీలవుతున్న. రిటైర్మెంట్ తీసుకుంటేనే మంచిదనిపిస్తున్నది. పెన్షన్ అమ్మితే వచ్చే పైసల్తో బిడ్డ పెళ్లి చేయవచ్చు. ఇటు కొడుక్కు ఉద్యోగం దొరుకుతది. గవర్నమెంట్ ఉద్యోగంలో చేరితే రిటైరయ్యేదాకా ఉద్యోగ భద్రత. వీడికి కూడా మంచి పెళ్లి సంబంధాలు దొరుకుతయి?" అంటూ చెప్పుకొచ్చాడు డిప్యూటీ సూపరింటెండెంట్ లచ్చయ్య.

ఫోన్ రింగ్ అవడంతో రిసీవర్ ఎత్తాడు ఆర్డీవో వెంకటేశం. అవతలి వైపు నుండి ఎంపీ రాజన్న.

"గల్ఫ్‌లో ఇరవై మంది టూరిస్టు వీసాలతో పోయి చిక్కుకుపోయింద్రు. వాళ్లను జైల్లో వేసింద్రు. ఇద్దరు జైల్లో ఆత్మహత్య చేసుకున్నరట. వాళ్లకు రావాల్సిన జీతం కూడా టూరిస్టు వీసా అనే బలహీనత చూసుకొని ఎగబెట్టిన్రట. దాంతో ఏం చేయాల్నో తోచక ఇంటికి రాలేకపోతున్నరు. అందులో మా దూరపు బంధువుల పిల్లలు కూడా ఉన్నరు. వాళ్లను విడిపించే ఏర్పాట్లు చేయండి. వారి శవాలను తెప్పించండి. కలెక్టర్ తోటి మాట్లాడత గానీ కలెక్టర్‌కు మీరే గుర్తు చేస్తూ ఉండండి." అంటూ చెప్పుకొస్తున్నాడు ఎంపీ రాజన్న.

ఆర్డీవో వెంకటేశం అలాగే అంటూ ఫోన్ పెట్టేశాడు.

"ఈ ఉద్యోగం ఇప్పించకపోతే వీడు కూడా గల్ఫ్‌కు పోతా అంటున్నడు సార్" అన్నాడు లచ్చయ్య.

"ఇక్కడ ఉద్యోగాలు దొరక్క బొంబైకి, గల్ఫ్‌కు వలస పోయి కొందరు సంపాదిస్తే అందరికీ ఆశ పుట్టింది. చాలామంది మోసాలకు గురవుతున్నరు. మన ఉద్యోగాలు మనకు దక్కడం లేదు. రిటైరైన వాళ్ల పోస్టుల్లో తిరిగి అపాయింట్‌మెంట్స్ చేయడం రద్దు చేస్తున్నరు. పని భారం పెరుగుతున్నది. మరో వైపు నిరుద్యోగులు పెరుగుతున్నరు." అంటూ ఆర్డీవో వెంకటేశం లచ్చయ్యతో, అతని కొడుకు గంగాధర్‌తో చెప్పుకొచ్చాడు.

అలా ఆ చర్చ మరికొంత సేపు సాగింది. చివరకు వెంకటేశం మానవతా దృక్పథంతో ఇష్టం లేనప్పటికీ ఒప్పుకుంటున్నట్టు సరేనన్నాడు. లచ్చయ్య తెచ్చిన దరఖాస్తుపై ఏ1 సెక్షన్ పేరు రాసి ప్లీజ్ పుటప్ అర్జంట్ అని ఇన్షియల్ సంతకం చేశాడు వెంకటేశం.

గంగాధర్ ముఖంలో అప్పుడే ఉద్యోగం వచ్చినంత సంతోషం. లచ్చయ్య ముఖంలో అప్పుడే బిడ్డ పెళ్లి కుదిరినంత సంతోషం. వెంకటేశం వారిద్దరినీ శుభం కలగాలని విష్ చేశాడు. తొందర తొందరగా ఫైల్స్ నడిపించుకో. మెడికల్ సర్టిఫికెట్ తొందరగా తీసుకొని ఫైల్ మూవ్ చేయించు అని పురమాయించాడు వెంకటేశం.

"బాబూ! ఉద్యోగం రావడానికి టైం పడుతుంది. క్యాబినెట్ మినిస్టర్లతో సమావేశం అయిన తర్వాత ఆ సమావేశంలో వీఆర్ఎస్ రిటైర్మెంట్ల మీద నిర్ణయాలు తీసుకుంటరు. వాళ్లే శాంక్షన్ చేయాలె. మూడు నెల్లకోసారి వాళ్లు కూర్చుంటరు. ఒక్కోసారి వాయిదా పడి ఆరు నెలలు కావచ్చు. ఈలోపు టైపు, కంప్యూటర్ బేసిక్స్ నేర్చుకొని పీజీడీసీఏ సర్టిఫికెట్ సంపాదించుకో. ఎందుకైనా మంచిది." అంటూ ఉచిత సలహా ఇచ్చాడు వెంకటేశం.

అలాగేనంటూ సంతోషంగా తల వూపాడు గంగాధర్. తలమీంచి పెద్ద బరువు దిగిపోయినట్టు మనసు తేలికపడి లచ్చయ్య కుర్చీలోంచి లేచాడు. "ఇంకొక వారం రోజులు డ్యూటీ చెయ్యి. చాలా అర్జంట్ ఫైల్స్ వున్నాయి." అని రిక్వెస్ట్ చేశాడు వెంకటేశం. 'వారం కాదు సార్... నెల చేస్తా... కానీ ఇవాల్టినుంచే వీఆర్ఎస్ తీసుకున్నట్టు డేట్ వెయ్యండి' అని నవ్వాడు లచ్చయ్య. 'సరే అలాగే' అంటూ లేచి నిలబడి ఇద్దరి చేతుల్లో చెయ్యి కలిపి విష్ చేసి వరండా వైపు వచ్చి వీడ్కోలు ఇచ్చాడు వెంకటేశం.

గంగాధర్ వంగి వెంకటేశంకు పాదాభివందనం చేయబోయాడు. అది గమనించి అడ్డుకొని భుజాలు పట్టుకొని లేపాడు వెంకటేశం. "యువకులు మీరు. ధైర్యంగా నిలబడాలి. ఆత్మగౌరవంతో ఉండాలి. కాళ్లకు దండం పెట్టడం ఏమిటి? నేను మీకు ఏం చేశాను? నా డ్యూటీ నేను చేశాను." అని కౌగిలించుకున్నాడు. గంగాధర్ నిలువెల్లా పులకరించిపోయాడు.

ఇంకా అయిదారుగురు వరండా బయట నిలబడి వున్నారు. ఆర్‌డీవోను చూస్తూనే నమస్కరించారు. వారికి ప్రతి నమస్కారం చేసి ఇంట్లోకి నడిచాడు వెంకటేశం.

వెంకటేశం ఇంట్లోకి రావడంతో సత్తయ్యకు, వెంకటేశంకు టిఫిన్ వడ్డించింది వాణి. నువ్వు కూడా కూర్చోరా అని కొడుకు దయాకర్‌ను పిలిచింది. సత్తయ్య అంకుల్ ఎందుకు వచ్చాడో తెలుసు. అమ్మతో మాట్లాడగా విన్నాడు దయాకర్. అందుకని పనుంది బయటకు వెళ్తా అంటూ బాత్‌రూంలో దూరాడు దయాకర్.

టిఫిన్ చేస్తూ మానస సంబంధం గురించి మాధవి తొందరపడుతున్న విషయం గురించి గుర్తు చేశాడు సత్తయ్య. వెంకటేశం గంభీరంగా నవ్వాడు. ఏ విషయమూ తెలుసుకొని రమ్మన్నారని సత్తయ్య వాళ్ల నిర్ణయాన్ని కోరాడు.

"మాదేముంది? మనకు తెలవని పిల్లనా? అందరం తెలిసిన వాళ్లమే. వాడే ఎటూ చెప్త లేదు." అంటూ తాము ఎలా సముదాయించారో అవన్నీ సంక్షిప్తంగా వివరించారు వాణి, వెంకటేశం.

చూడబోతే నోటితో స్పష్టంగా చెప్పడానికి ఇబ్బంది ఫీలవుతున్నారు అని అనుకున్నాడు సత్తయ్య. మొహమాటంతో ఏమీ చెప్పకపోవడం కన్నా అసలు విషయం చెపితేనే వాళ్లు మరో సంబంధం వెతుక్కుంటారు అని సత్తయ్య ఆలోచన. అందుకే గుచ్చిగుచ్చి ప్రశ్నించాడు.

"ఏమోరా! వాడు ఎటూ చెప్తలేడు..." నసిగాడు వెంకటేశం.

సత్తయ్యకు విషయం అర్థమైపోయింది. "సరేలే..." అంటూ సాగదీయకుండా వేరే చర్చలోకి మళ్లించాడు సత్తయ్య.

"వీలైతే సాయంత్రం కలుద్దాం. ఫోన్ చెయ్" అంటూ బయల్దేరాడు వెంకటేశం.

ఇందాక పాముకుట్టి చనిపోయిన కొడుకు తండ్రి, సర్పంచ్ అక్కడే బయట నిలబడ్డారు. అప్పుడు సీసీ వచ్చాడు. విషయం చెప్పి టైపు చేయమన్నాడు వెంకటేశం. లచ్చయ్య ఫైల్ మూవ్ చేయమని గుర్తు చేశాడు. ఇంకా బయట చాలామంది వున్నారు. వాళ్ల దరఖాస్తులు తీసుకో. నేను బయల్దేరుతున్నాను అంటూ నడిచాడు. విజిటర్స్‌తో అదేమాట చెప్పి నేను తప్పకుండా వాటిని చూసి చేస్తాను అంటూ కారులో కూర్చున్నాడు.

దయాకర్ తల్లి వాణితో మానస విషయం గుర్తు చేశాడు సత్తయ్య.

"దయ ఏం చెప్తలేడు. మీరే అడుగుండ్రి అన్నయ్యా!" అంది వాణి.

అదీ ఇదీ మాట్లాడి సత్తయ్య దయాకర్‌ను పెళ్ళి విషయం కదిలించాడు.

"అంకుల్! నాకు ఇప్పుడు పెళ్ళి ఎందుకు? సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న. గ్రూప్–1కు కూడా ఫీజు కట్టిన." అన్నాడు దయాకర్.

"సరే." అంటూ విష్ చేసి వాణితో సెలవు తీసుకొని బయటకు నడిచాడు ఎంఈవో సత్తయ్య.

సత్తయ్యకు ఇంకా ఆఫీసు టైమ్ కాలేదు. మాధవికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. మాధవి చాలా నిరాశ పడిపోయింది. మానస అది విని ఏమీ జరగనట్టే కాలేజీకి బయల్దేరింది. మానస ఆ సంబంధం మీద ఆశ పెట్టుకోలేదు.

రామచంద్రయ్యది ఎలా జరిగినా ఓకే అనే తత్వం. మాధవే చాలా అప్‌సెట్ అయ్యింది.

జి జి జి

సత్తయ్య సాయంత్రం దాకా పని చూసుకొని ఇంటికి చేరే సరికి చీకటి పడింది. భార్య అనురాధతో జరిగిన విషయం వివరంగా చెప్పాడు.

వారం రోజుల తర్వాత సత్తయ్యతో వాళ్ల ఆవిడ అనురాధ కొత్త ప్రతిపాదన చేసింది. ఆర్‌డీవో వెంటేశం కొడుకు దయాకర్‌కు మన రమ్యను ఇవ్వవచ్చు కదా అని.. ఆ ప్రతిపాదన విని సత్తయ్య ఆశ్చర్య పోయాడు. మానసనే మెచ్చని వాళ్లు రమ్యని మెచ్చుతారా! అని సత్తయ్యకు సంకోచం.

"ఎక్కువ ఆశిస్తున్నారేమో! మనం ఇవ్వచ్చుకదా!" అంది అనురాధ.

అనురాధ ఒత్తిడితో ప్రిన్సిపాల్ రామచంద్రయ్యతో ఫోన్ చేయించి తాను కూడా కలిసి మాట్లాడాడు ఎంఈవో సత్తయ్య.

రెండు నెలల తర్వాత రమ్యతో దయాకర్‌కు పెళ్లి చూపులయ్యాయి. ఆ తర్వాత కూడా దయాకర్ నుండి ఎలాంటి స్పందన లేదు.

ప్రొఫెసర్ లక్ష్మీపతి కొడుకు రాజశేఖర్ గురించి రామచంద్రయ్య, సత్తయ్య ఆలోచించారు. రమ్యకైనా, మానసకైనా

"గల్ఫ్‌లో ఇరవై మంది టూరిస్టు వీసాలతో పోయి చిక్కుకుపోయింద్రు. వాళ్లను జైల్లో వేసింద్రు. ఇద్దరు జైల్లో ఆత్మహత్య చేసుకున్నరట. వాళ్లకు రావాల్సిన జీతం కూడా టూరిస్టు వీసా అనే బలహీనత చూసుకొని ఎగబెట్టిన్రట.

సంబంధం బాగానే వుంటుంది అనుకున్నారు. ఉస్మానియాలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న లక్ష్మీపతి ఈ సంబంధానికి ఒప్పుకుంటాడో లేదో అని చర్చించుకున్నారు.

ఆడపిల్ల తల్లిదండ్రులు అడిగించడం బాధ్యత అనుకున్నారు. ఆర్డీవో వెంకటేశంతో చర్చించారు. నేనే లక్ష్మీపతితో మాట్లాడతాలే అని హామీ ఇచ్చాడు. ఆ ప్రతిపాదనతో లక్ష్మీపతి చూద్దానికేముంది చూసుకొని అన్నాడు.

నచ్చితే చేద్దాం అన్నాడు ఆర్డీవో వెంకటేశం. సరేనని ప్రొఫెసర్ లక్ష్మీపతి కొడుకు రాజశేఖర్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు.

అలా బెంగుళూరు నుండి వచ్చిన రాజశేఖర్‌తో ఒకేరోజు మానస, రమ్యలతో పెళ్లిచూపులు అయ్యిందనిపించారు. పొద్దున పదింటికి మానస ఇంట్లో పెళ్లి చూపులు అయ్యాక పదకొండున్నరకు సత్తయ్య ఇంట్లో పెళ్లి చూపులు. ఈసారి పెళ్లి చూపులు సింపుల్‌గా చేశారు. ఊరకే పరిచయాలు చేశారు. వాళ్లు కూడా స్నేహితుల్లాగా మాట్లాడుకున్నారు. అందువల్ల ఈసారి ఎవరికీ బోర్ అనిపించలేదు. మధ్యాహ్నం భోజనాలు సత్తయ్య ఇంట్లోనే కానిచ్చారు.

లక్ష్మీపతి కొడుకు రాజశేఖర్ రమ్యను మెచ్చినట్టే అనిపించింది. మానసను కాదని ఎందుకు మెచ్చాడో లక్ష్మీపతికి అర్థం కాలేదు. బహుశా సౌండ్ పార్టీ అని భావించాడేమో. పిల్లలు వాళ్ల భవిష్యత్ ఆశలను అనుసరించి ఆలోచిస్తారు. కానీలే అనుకున్నాడు లక్ష్మీపతి. అప్పుడే ఏ విషయం అనుకోలేదు. ఎవరి మనసులో వాళ్లు అలాగే భావాలు దాచుకున్నారు.

పది రోజుల తర్వాత బెంగుళూరునుండి రాజశేఖర్ ఫోన్ చేసి రమ్యతో ఒకసారి మాట్లాడవచ్చా అని ఎంఈవో సత్తయ్య

పావుకిలోకు పైగా బంగారం, ప్రొఫెసర్ లక్ష్మీపతి దంపతులు అడగక ముందే వారు ఊహించిన దానికన్నా రెండు లక్షలు ఎక్కువే నగదు కూడా ఇవ్వడానికి రెడీ అయ్యాడు ఎంఈవో సత్తయ్య. ఈ ఆఫర్ విని ప్రొఫెసర్ లక్ష్మీపతికి లోలోపల చాలా సంతోషం కలిగింది.

అంకుల్‌ని అడగడంతో సరే నన్నాడు. అలా రమ్యతో రెండు, మూడు సార్లు ఫోన్‌లో మాట్లాడాడు రాజశేఖర్. ఆ విషయాలను ఎప్పటికప్పుడు రమ్య మానసకు ఫోన్‌లో చెపుతూనే వుంది. మానస ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో రమ్యకు సూచనలు చేస్తూ వచ్చింది. మొత్తంగా రమ్య, రాజశేఖర్‌ల మధ్య ఫోన్ సంభాషణలు పెరిగాయి.

మానసకు ఒక పక్క సంతోషం... మరో పక్క... ఏదో తెలియని సంఘర్షణ. తనను కాదని రమ్యను మెచ్చడం మానసకు ఏదోలా ఉంది. మానసికంగా కృంగిపోయింది.

పావుకిలోకు పైగా బంగారం, ప్రొఫెసర్ లక్ష్మీపతి దంపతులు అడగక ముందే వారు ఊహించిన దానికన్నా రెండు లక్షలు ఎక్కువే నగదు కూడా ఇవ్వడానికి రెడీ అయ్యాడు ఎంఈవో సత్తయ్య. ఈ ఆఫర్ విని ప్రొఫెసర్ లక్ష్మీపతికి లోలోపల చాలా సంతోషం కలిగింది. నవ్వుతూ సత్తయ్యను మెచ్చుకున్నాడు.

మూడు నెలల తర్వాత రాజశేఖర్ నుండి ఓకే అంటూ సిగ్నల్ రావడంతో రమ్య ఆనందానికి అంతులేదు. ఆ క్రెడిట్ అంతా మానసకే దక్కుతుందని మానసకు ఫోన్ చేసి మరీమరీ థాంక్స్ చెప్పింది రమ్య.

# రూ.11 కోట్ల వ్యయంతో మోర్తాడ్ సర్వతోముఖాభివృద్ధి : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, జూన్ 16:బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో సుమారు రూ.4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు గురువారం రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మూడు విడతల్లో మండల కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకునే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొదట విడతగా రూ.4.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్ విస్తరణ, డివైడర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

రెండో విడతలో మోర్తాడ్ తహిసిల్దార్ కార్యాలయం నుంచి పాలెం రోడ్డు వరకు నాలుగు లేన్ల రోడ్డు రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తామని, తర్వాత పోలీస్ స్టేషన్ ముందు ఉన్న బ్రిడ్జి రూ.3 కోట్ల వ్యయంతో విస్తరణ చేస్తామని చెప్పారు.



ఇటీవల 57 కోట్లతో మంజూరైన పెద్దవాగు, కప్పల వాగు మీద మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణం ఈ వానాకాలం వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రారంభించనున్నట్లు వెల్లడించాడు. ఇంత పెద్ద ఎత్తున మోర్తాడ్ గ్రామ అభివృద్ధి జరుగుతున్నందున మోర్తాడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మోర్తాడ్ చేరుకున్న మంత్రికి మోర్తాడ్ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతించారు. దారి పొడవునా పూలు చల్లుతూ మోర్తాడ్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రికి దన్యవాదాలు తెలిపారు. గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

అమరావతి, జూన్ 16: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పుట్టిన రోజు వేడుకలను పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం.. సజ్జల రామకృష్ణారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నేతల సమక్షంలో సజ్జల కేక్‌కట్ చేశారు.

# అంతర్ జిల్లా చైన్‌స్నాచర్లు అరెస్ట్.. 40 తులాల బంగారం స్వాధీనం

నల్లగొండ , జూన్ 16 మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు గొలుసులను అపహరిస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దొంగల ముఠాను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. అనంతరం ఎస్పీ రేమా రాజేశ్వరి మీడియాతో మాట్లాడారు.

మిర్యాలగూడ రూరల్ పరిధిలోని ఆలగడప టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు గుర్తించారు. వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, పలు దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు.

నిందితులను సూర్యాపేట జిల్లా కల్లూరు గ్రామానికి చెందిన పల్లెపాక లెనిన్, గుడుగుంట్ల శోభన్ బాబుగా గుర్తించారు.

జల్సాలకు అలవాటు పడ్డ వీరిద్దరూ, సులభంగా డబ్బు సంపాదించేందుకు



దొంగతనాలను ఎంచుకున్నారు. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి.. బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడ్డారు. గత రెండు సంవత్సరాల నుంచి సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మొత్తం 27 నేరాలకు పాల్పడ్డారు. నిందితుల నుంచి 40 తులాల బంగారం, రూ. 77 వేల నగదు, రెండు బైక్‌లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని రిమాండ్‌కు తరలించారు.

## అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా బీహార్‌లో హింసాత్మకంగా మారిన ఆందోళనలు



పట్నా, జూన్ 16: రక్షణ శాఖలో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం ప్రకటించిన 'అగ్నిపథ్' రిక్రూట్‌మెంట్‌కు వ్యతిరేకంగా బీహార్ యువత కదం తొక్కింది. రాష్ట్రంలో వరుసగా రెండో రోజూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. నవాద, జహానాబాద్, ముంగర్, ఛాప్రాలో పెద్దఎత్తున యువత రోడ్లు ఎక్కారు. అర్రాహ్ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా కాస్తా హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులను అదుపుచేయడానికి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. నిరసన కారులు రైల్వే ట్రాక్‌పై టైర్లు, కర్రలు ఉంచారు. దీంతో రైళ్ల రాకపోకలు అంతరాయం కలిసింది. రైల్వే స్టేషన్‌లో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.

జహానంద్‌లో విద్యార్థులు పోలీసులపై రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు సహా పలువురికి గాయాలయ్యాయి. నవాడాలో రోడ్లపై టైర్లు కాల్చివేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, నాలుగేండ్లు పనిచేసినతర్వాత తామేం చేయాలి అని ఓ యువకుడు ప్రశ్నించారు. నాలుగేండ్ల సర్వాత తర్వాత మేం ఉపాధి కోల్పోయి రోడ్లపై పడుతాంమని ఆవేదన వ్యక్తం చేశాడు.

## కొడంగల్, కోస్గి ఆస్పత్రుల అభివృద్ధిపై కేటీఆర్ ప్రశంసలు

హైదరాబాద్, జూన్ 16:ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్, కోస్గి ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపై మంత్రి కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో ఆస్పత్రులు అభివృద్ధి చెందలేదంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు అభివృద్ధి చేస్తున్నామని, కొడంగల్, కోస్గి ఆస్పత్రుల్లో మెడికల్ సదుపాయాలు అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కేటీఆర్. ఈ సందర్భంగా హరీశ్‌రావు చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

కొడంగల్ సివిల్ హాస్పిటల్ 50 బెడ్లకు అప్‌గ్రేడ్ చేశామని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పించామన్నారు. రూ. 5 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన సీహెచ్‌సీని రేపు ప్రారంభించబోతున్నట్లు హరీశ్‌రావు ప్రకటించారు.

## భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు.. లక్షల కోట్ల సంపద ఆవిరి

న్యూఢిల్లీ, జూన్ 16:దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. వారంలో నాలుగవ రోజైన గురువారం లాభాలతో ప్రారంభమైన ట్రేడింగ్ ప్రారంభమైనా.. జోరును ఎక్కువసేపు కొనసాగించలేకపోయాయి. 30 షేర్ల బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ 1046 పాయింట్లు పతనమై.. చివరకు 51,496 వద్ద ట్రేడింగ్ ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 332 పాయింట్లు కోల్పోయి.. 15,344 కనిష్ట స్థాయికి పడిపోయింది. సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడి మధ్య సూచీలు 52 వారాల కనిష్ఠానికి పడిపోయాయి. మార్కెట్ల పతనంతో రూ. 5లక్షల కోట్ల సంపదను ఇన్వెస్టర్లు నష్టపోయారు.

అంతకుముందు, బీఎస్ఈ సెన్సెక్స్ 506 పాయింట్లు పెరిగి 53,048 ట్రేడింగ్ మొదలైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 142 పాయింట్ల లాభంతో 15,835 వద్ద ట్రేడింగ్ షురూ అయ్యింది. మార్కెట్ ప్రారంభించే సమయానికి దాదాపు 1437 షేర్లు పెరగ్గా.. 250 షేర్లు పతనమయ్యాయి. వరుసగా నాలుగో రోజు స్టాక్ మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. నిఫ్టీలో హిందాల్కో ఇండస్ట్రీస్, టాటా స్టీల్, కోల్ ఇండియా, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ నష్టాల్లో కొనసాగగా.. హెచ్‌యూఎల్, నెస్లే ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్ లాభాల్లో ముగిశాయి. మెటల్ ఇండెక్స్ ఐదుశాతానికిపైగా క్షీణించాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు రెండు శాతానికిపైగా నష్టపోయాయి.

## రైతుల సేవలో మార్కెట్ మరింత ముందుకు సాగాలి.. మంత్రి పువ్వాడ

**ఖమ్మం మార్కెట్ కు రెండవ స్థానం కైవసం పట్ల చైర్మన్, సెక్రటరీ లకు మంత్రి అభినందనలు**



ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి):మార్కెట్ కు పంట ఉత్పత్తులు తీసుకోవచ్చే రైతులకు సేవలు అందించడంలో ఖమ్మం మార్కెట్ అరుదైన రికార్డు సొంతం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

హైదరాబాదులో జరిగిన అవార్డులు ప్రధానోత్సవం లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రెండవ స్థానం పొందిన సందర్భంగా గురువారం మంత్రి పువ్వాడ ను చైర్మన్ లక్ష్మి ప్రసన్న, వైస్ చైర్మన్ వేంకటేశ్వర్లు, డిఏంవో నాగరాజు, మార్కెట్ సెక్రెటరీ మల్లేశం, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ వారికి శాలువాతో సత్కరించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ అగ్రి మార్కెట్ విధానం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-టామ్ ఆన్ లైన్ విధానం అమలు పరచడంలో లో సత్తా చాటిన ఖమ్మం మార్కెట్ ను మొదటి స్థానంలో నిలపాలని సూచించారు.

కార్యక్రమంలో చైర్ పర్సన్ లక్ష్మీప్రసన్న, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, డిఏంవో నాగరాజు, పాలకవర్గ సభ్యులు దేవత అనిల్, జంగం శ్రీనివాస్, అఫ్జల్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీఆర్ఎస్ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు



ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి):ఖమ్మం జిల్లా కొనిజర్లమండలంలోని లింగగూడెం గ్రామ పంచాయతీ మాజి సర్పంచ్ జడ నర్సయ్య, సతీమణి జడ ఇలమ్మ, అనారోగ్యంతో బాధపడుతూ గురువారం అకాలమరణం పొందినారు. వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బస్వాపురం గ్రామంలో ఇటీవలే మృతి చెందిన బొగ్గిన్ని అచ్చయ్య, సతీమణి నాగమ్మ, పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, ఏలూరి శ్రీను, మద్దిని ఆదినారాయణ, వింజం పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, కనగంటి రావు, మూల నాగేశ్వరరావు, చింతల ఎల్లయ్య, బుంగ కృష్ణ, కాంపెల్లి పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో పలైస్ డెస్ నేషన్స్‌లో ఉపయోగించబడే "వే ఫైండింగ్ అప్లికేషన్" పై భారతదేశం మరియు ఐక్యరాజ్యసమితి మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 16:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం..'వే ఫైండింగ్ అప్లికేషన్' పై భారత ప్రభుత్వం మరియు ఐక్యరాజ్యసమితి మధ్య ఒప్పందంపై సంతకం చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. పలాయిస్ డెస్ నేషన్స్ జెనీవాలోని ఐక్యరాజ్యసమితి ఆఫీస్‌లో ఉపయోగించబడుతుంది

ఐక్యరాజ్యసమితి (యూఎన్) అనేది 1945లో స్థాపించబడిన అంతర్జాతీయ సంస్థ. ఇది ప్రస్తుతం 193 సభ్య దేశాలతో రూపొందించబడింది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థాపక సభ్య దేశంగా భారత్ ఉంది.

ఐదు భవనాలు మరియు 21 అంతస్తులతో కూడిన జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యూఎన్ఓజీ), చారిత్రాత్మకమైన పలైస్ డెస్ నేషన్స్‌లో ఉంది. వివిధ సమావేశాలు మరియు సమావేశాలలో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు, పౌర సమాజ సభ్యులు మరియు సాధారణ ప్రజలు యూఎన్ఓజీని సందర్శిస్తారు.

భవనాల సంక్లిష్టత మరియు భారీ భాగస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు మరియు ఇతర ప్రతినిధులకు అన్ని భద్రతా దృక్కోణాలకు కట్టుబడి ప్రాంగణంలోని వారి మార్గాన్ని కనుగొనడంలో సహాయపడే నావిగేషనల్ అప్లికేషన్ యొక్క ఆవశ్యకత ఉంది.గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) ఆధారిత యాప్‌లు ఓపెన్ స్పేస్‌లో పనిచేస్తుండగా, మరింత ఖచ్చితమైన ఇన్-బిల్డింగ్ నావిగేషనల్ యాప్ గది మరియు కార్యాలయాలను గుర్తించడంలో సందర్శకులకు సహాయం చేస్తుంది.

'వే ఫైండింగ్ అప్లికేషన్' అభివృద్ధి ప్రాజెక్ట్ 2020లో 75వ వార్షికోత్సవం సందర్భంగా యూఎన్‌కు భారత ప్రభుత్వం నుండి విరాళంగా భావించబడింది. యాప్ అభివృద్ధి విస్తరణ మరియు నిర్వహణ కోసం అంచనా వేయబడిన ఆర్థిక ప్రభావం ₹2 మిలియన్‌లు.

ప్రాజెక్ట్ యూఎన్ఓజీ పలైస్ డెస్ నేషన్స్ ప్రాంగణంలో నావిగేషన్‌ను సులభతరం చేయడానికి సాఫ్ట్‌వేర్ ఆధారిత 'వే ఫైండింగ్ అప్లికేషన్' యొక్క అభివృద్ధి విస్తరణ మరియు నిర్వహణను కలిగి ఉంటుంది. యూఎన్ఓజీ ఐదు భవనాలలో విస్తరించి ఉన్న 21 అంతస్తులలోని పాయింట్ నుండి పాయింట్‌కి వారి మార్గాన్ని కనుగొనడానికి ఈ అప్లికేషన్ వినియోగదారులను అనుమతిస్తుంది. యాప్ ఇంటర్నెట్ కనెక్షన్‌తో అండ్రాయిండ్ మరియు ఐఓఎస్ పరికరాలలో పని చేస్తుంది. యాప్ అభివృద్ధిని భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ (డిఓటీ)కి చెందిన స్వయంప్రతిపత్త టెలికాం రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ సెంటర్ అయిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్)కి అప్పగించారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా యూఎన్‌కు భారత ప్రభుత్వం నుండి గణనీయమైన సహకారం అందించనుంది. ఈ ప్రాజెక్ట్ భారతదేశం యొక్క సాంకేతిక సామర్థ్యాలను హైలైట్ చేయడమే కాకుండా యూఎన్ స్థాయి వేదిక వద్ద దేశం యొక్క ప్రతిష్టను కూడా పెంచుతుంది. ఈ యాప్ యూఎన్‌లో భారతదేశం యొక్క ఉనికిని అనుభూతి చెందేలా చేస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి మొబైల్‌లలో 'మేడ్ ఇన్ ఇండియా' యాప్ బలమైన సాఫ్ట్‌వేర్ సాంకేతిక నైపుణ్యం రూపంలో దాని సాఫ్ట్ పవర్‌ను ప్రదర్శిస్తుంది -

## సాయుధ దళాల్లో యువత నియామకం కోసం రూపొందించిన విప్లవాత్మక 'అగ్నిపథ్ ' పథకానికి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 16:సాయుధ దళాల్లో చేరి దేశానికి సేవ అందించే విధంగా యువతను ప్రోత్సహించేందుకు రూపొందించిన నియామక పథకానికి కేంద్ర మంత్రివర్గం ఈరోజు ఆమోదం తెలిపింది. 'అగ్నిపథ్' పేరిట అమలు జరిగే ఈ పథకం కింద ఎంపిక అయ్యే వారిని ' అగ్నివీరులు "గా పిలుస్తారు. దేశభక్తిని ప్రేరేపించి దేశానికి సేవ చేసే విధంగా యువతలో స్ఫూర్తి కలిగించే విధంగా 'అగ్నిపథ్' పథకానికి రూపకల్పన చేశారు. సాయుధ దళాల్లో నాలుగు సంవత్సరాలపాటు పనిచేసే అవకాశం 'అగ్నిపథ్ ' ద్వారా యువతకి కలుగుతుంది.

సాయుధ దళాలకు యువ రక్తాన్ని అందించాలన్న లక్ష్యంతో 'అగ్నిపథ్' రూపొందించింది. సైనిక దుస్తులు ధరించి దేశానికి సేవ చేయాలన్న యువత కలను 'అగ్నిపథ్ ' సాకారం చేస్తుంది. సమకాలీన సాంకేతిక అంశాలపై అవగాహన కలిగి, ప్రతిభ కలిగిన యువతను ఆకర్షించి వారిని నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులుగా తీర్చి దిద్ది దేశానికి ప్రయోజనం కలిగించే విధంగా 'అగ్నిపథ్' అమలు జరుగుతుంది. 'అగ్నిపథ్' సాయుధ దళాలకు యువ రూపాన్ని అందించి నూతన స్ఫూర్తి ఉత్తేజాన్ని అందిస్తుంది. ప్రస్తుత సమయంలో అత్యంత అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం గల సాయుధ దళాలుగా త్రివిధ దళాలు బలోపేతం అవుతాయి. 'అగ్నిపథ్' పథకం అమలు చేయడం వల్ల సాయుధ దళాల సగటు వయస్సు సుమారు 4-5 సంవత్సరాలు తగ్గుతుందని అంచనా వేయబడింది. స్వీయ-క్రమశిక్షణ, శ్రద్ధ మరియు లోతైన అవగాహన దృష్టి, తగినంత నైపుణ్యం గల యువ రక్తం కలిగిన సాయుధ దళాల వల్ల దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇతర రంగాలపై ఈ అంశం సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. తక్కువ వ్యవధి కలిగిన నియామకాల వల్ల దేశం, సమాజం, యువతకి ఎనలేని ప్రయోజనాలు కలుగుతాయి. దేశభక్తిని పెంపొందించడం, సమిష్టి కృషి చేయడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, దేశం పట్ల అంతర్లీనంగా ఉన్న విధేయతను బహిర్గతం చేసి విదేశాల నుంచి వచ్చే బెదిరింపులు, అంతర్గత బెదిరింపులు తిప్పికొట్టడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ చర్యలు చేపట్టేందుకు శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండడం లాంటి అనేక ప్రయోజనాలు ఈ పథకం వల్ల కలుగుతాయి.

త్రివిధ దళాలు, సాయుధ బలగాల మానవ వనరుల విధానంలో నూతన శకానికి నాంది పలికేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన రక్షణ విధాన సంస్కరణ ఇది. తక్షణం అమల్లోకి వచ్చే ఈ విధానం, ఇకపై మూడు సర్వీసుల నియామకాలను నియంత్రిస్తుంది.

అగ్నివీరులకు మూడు సేవలలో వర్తించే విధంగా రిస్క్ మరియు హార్డ్‌షిప్ అలవెన్స్‌లతో పాటు ఆకర్షణీయమైన నెలవారీ ప్యాకేజీ ఇవ్వబడుతుంది. నాలుగు సంవత్సరాల వ్యవధి పూర్తయిన తర్వాత అగ్ని వీరులకు ఒక సారి 'సేవ నిధి' ప్యాకేజీ చెల్లించబడుతుంది, ఇది వారు చెల్లించే మొత్తం దానిపై వచ్చే వడ్డీ, ప్రభుత్వం చెల్లించే మొత్తం కలిగి ఉంటుంది. ' సేవ నిధి' మొత్తం కింది విధంగా ఉంటుంది.

అగ్నివీర్లకు మూడు సేవలలో వర్తించే విధంగా రిస్క్ మరియు హార్డ్‌షిప్ అలవెన్స్‌లతో పాటు ఆకర్షణీయమైన కస్టమైజ్డ్ నెలవారీ ప్యాకేజీ ఇవ్వబడుతుంది. నాలుగు సంవత్సరాల నిశ్చితార్థం వ్యవధి పూర్తయిన తర్వాత, అగ్నివీర్‌లకు ఒక సారి 'సేవా నిధి' ప్యాకేజీ చెల్లించబడుతుంది, ఇది వారి సహకారంతో సహా వారి విరాళాన్ని కలిగి ఉంటుంది, దానిపై వచ్చిన వడ్డీ మరియు దిగువ సూచించిన వడ్డీతో సహా వారి సహకారం యొక్క పోగుచేసిన మొత్తానికి సమానం:

అగ్నిపథ్ పథకం కింద అగ్ని వీరులు నాలుగు సంవత్సరాల పాటు సంబంధిత దళంలో సంబంధిత చట్ట ప్రకారం నియమించబడతారు. వారు సాయుధ దళాలలో ప్రత్యేకమైన ర్యాంక్‌నుకలిగి ఉంటారు. ఇది ప్రస్తుతం ఉన్న ఇతర ర్యాంకులకు భిన్నంగా ఉంటుంది. నాలుగు సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత సంస్థాగత అవసరాలు మరియు సాయుధ దళాలు ఎప్పటికప్పుడు ప్రకటించే విధానాలకు అనుగుణంగా సాయుధ దళాల్లో శాశ్వత నియామకం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం అగ్ని వీరులకు అందించబడుతుంది. ఈ దరఖాస్తులు వారి నాలుగు సంవత్సరాల పని కాలంలో చూపించిన ప్రతిభ, ప్రమాణాల ఆధారంగా కేంద్రీకృత విధానంలో ప్రత్యేకంగా పరిగణించబడతాయి. ప్రతి నిర్దిష్ట బ్యాచ్ అగ్నివీర్‌లలో 25% వరకు సాయుధ దళాల సాధారణ కేడర్‌లో నమోదు చేయబడతారు. వివరణాత్మక మార్గదర్శకాలు విడిగా జారీ చేయబడతాయి.

మూడు దళాల నియామకం కోసం ఆన్‌లైన్ కేంద్రీకృత వ్యవస్థ ద్వారా గుర్తింపు పొందిన సాంకేతిక సంస్థలైన ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు మరియు నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్ వంటి వాటిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు, ప్రత్యేక ర్యాలీలు ద్వారా నిర్వహించడం జరుగుతుంది. నమోదు 'ఆల్ ఇండియా ఆల్ క్లాస్' ఆధారంగా ఉంటుంది. అర్హత వయస్సు 17.5 నుంచి 21 సంవత్సరాల వరకు ఉంటుంది. సంబంధిత వర్గాలు/ట్రేడ్‌లకు వర్తించే విధంగా సాయుధ దళాలలో నియామకం కోసం నిర్దేశించిన వైద్య అర్హత షరతులను అగ్ని వీరులకు వర్తిస్తాయి. వివిధ కేటగిరీల్లో నియామకం నిర్దేశించిన విద్యార్హత టఉదాహరణకు: జనరల్ డ్యూటీ (ఉఆ) సైనికుడికి విద్యార్హత 10వ తరగతి) ప్రమాణాలు అగ్ని వీరులకు వర్తిస్తాయి.

## అభివృద్ధి పనులకు స్థలాలు అప్పగించాలి --జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్, జూన్ 16: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం స్థలాలను జీహెచ్ఎంసీకి అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శర్మన్‌ను కోరారు. బంజారాహిల్స్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మన బస్తీ-మన బడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థలం సిద్ధంగా ఉన్నదని, స్థలానికి సంబంధించి ఎన్‌వోసీ ఇస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బంజారాహిల్స్‌లోని నూర్‌నగర్.

ఇబ్రహీంనగర్‌లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం స్థలం అందుబాటులో ఉన్నదని, ఈ స్థలాన్ని పంచనామా చేసి జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. అదే విధంగా.. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పలుబస్తీల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం స్థలాలకు సంబంధించిన ఎన్‌వోసీలు ఇవ్వాలని కోరారు. బాబునాయుడునగర్, దుర్గాభవానీనగర్, బసవతారకం నగర్,



ఛత్రపతిశివాజీనగర్, జ్ఞానీ జైల్‌సింగ్ నగర్, పటేల్‌నగర్ తదితర బస్తీల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని, రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌వోసీ వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. స్థలాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను ఇవ్వాలని సికింద్రాబాద్ ఆర్డీవో వసంతకుమారిని ఆదేశించారు.

## టీడీపీ నేతల బూతు మాటలపై మంత్రి అమర్నాథ్ మండిపాట



అమరావతి, జూన్ 16: అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన మినీ మహానాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, టీడీపీ నేతలు అనుచిత పదజాలంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు తన పార్టీ నాయకులను ముఖ్యమంత్రిపై పరుష పదజాలం ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తున్నారని, ఇలాంటి చవకబారు ఎత్తుగడలు ఇకనైనా మానుకోవాలని అమర్నాథ్ సూచించారు.

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిందేమీ లేదని, దురుద్దేశ పూర్వకంగా తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. గతంలో టీడీపీకి మద్దతిచ్చిన బీసీలు ఇప్పుడు వైసీపీ వెంటే ఉండి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వానికి ఎందుకు మద్దతిస్తున్నారో చంద్రబాబు ఆలోచించాలన్నారు.

రాష్ట్రంలో సీఎం జగన్ చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలను గెలుచుకున్నాయని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 2019లో అధికార పార్టీ ఘనవిజయం సాధించిందని, ఆ తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో అది నిరూపితమైందన్నారు. భవిష్యత్‌లో జరిగే అన్ని రకాల ఎన్నికల్లో ఇదే పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తప్పుడు మాటలు వల్లె వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు టీడీపీ నేతలు మానుకోవాలని హితవు పలికారు.

## మహిళా లాయర్ల కోసం ప్రత్యేకమైన చీరలు- జస్టిస్ అన్నా చాందీ జయంతితో ఓపెనింగ్

హైదరాబాద్, జూన్ 16:ఒక్కొరికి పలు ఐడియాస్ వస్తుంటాయ్..అలాగే సేవ్ ద లూమ్స్ వ్యవస్థాపకుడు రమేషన్ మేనన్ కి కూడా ఓ ఐడియా వచ్చిందట. దాంతో మహిళా లాయర్ల కోసం ప్రత్యేకంగా చీరలను డిజైన్ చేశారు. వాటిని 'విధి' పేరిట మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. మహిళా లాయర్లు కట్టుకునే చీర అన్ని కాలాలకూ తగినట్లుగా ఉండకపోవటాన్ని ఆయన గమనించారట. ముఖ్యంగా వేసవిలో ఏసీ సదుపాయం లేని కోర్టుల్లో వారికి మరీ ఇబ్బందిగా ఉంటుంది. అందుకు పరిష్కారం చూపడానికే కాకుండా వారిలో 'ఇదో యూనిఫాం' అన్న భావనను పోగొట్టాలన్న ఉద్దేశంతో వీటిని రూపొందించారు.. కసువు అనే ప్రత్యేకమైన చేనేత వస్త్రాన్ని ఉపయోగించి చేశారు. కానీ కాస్త బరువుతో కూడుకుని ఉంటుంది. యువతకు నచ్చేలా దాని తయారీలో కొన్ని మార్పులు చేసి, తక్కువ బరువుతో, సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దారట. అంతేకాదు మన వేడి వాతావరణానికి తగ్గట్టుగా రూపొందించారట. ఇందుకోసం మొగల్ రాజుల కోసం ప్రత్యేకంగా ఉపయోగించే ముష్రూ సిల్క్‌ను ఆధారంగా తీసుకున్నారు. వీటిలో అడుగు భాగాన ఉండే కాటన్ త్వరగా చెమటను పీల్చుకుంటుంది. బయటివైపు ఉండే వస్త్రం భారీతనాన్ని అందిస్తుంది. అలా చీరలను తయారు చేశారు. వీటిని హాఫ్ అండ్ హాఫ్ శారీ విధానంలో తయారు చేశారు. అంతేకాదు.. పని ప్రదేశం నుంచి నేరుగా స్నేహితులు, పార్టీలకు వెళ్లాలన్నా తిప్పి కట్టుకుంటే రూపు మారిపోయేలా తీర్చిదిద్దారట.

కోటు వేసుకున్నపుడు హుందాగా, తీసేసినపుడు రోజువారీ కట్టుకునే వాటిలా ఉండేలా డిజైన్ చేశారు. ఇందుకోసం వివిధ న్యాయ విభాగాల వారి సలహాలు, సూచనలూ తీసుకునుని మరీ..రమేషన్ చీరలను రూపొందించాడు. దేశంలో మొదటి మహిళా అడ్వకేట్ జస్టిస్ అన్నా చాందీ జయంతి వీటిని మార్కెట్‌లోకి తెచ్చారు. మొత్తంగా 11 డిజైన్లున్నాయి. దేశవ్యాప్తంగా న్యాయ విభాగంలో పేరు ప్రఖ్యాతులు సాధించిన మహిళల పేరు మీదుగా వీటిని తయారు చేయడం విశేషం.. ప్రతి చీరకీ చేతితో రాసిన ట్యాగ్‌ను జత చేస్తారు. నేసిన వారితో పాటు, దాని మూలానికి సంబంధించిన వివరాలను దానిలో చేరుస్తారు. చేనేతకు ప్రాచుర్యం కల్పించడం కూడా ఇక్కడ ఇంకో ఉద్దేశంగా చెప్పవచ్చు.. ఒక్కో చీరకు 15 మంది పనిచేస్తున్నారు. అలా వారికి ఆదరణ, ఉపాధి రెండింటినీ కల్పిస్తున్నారు. ఈ రోజుల్లో నేతన్నలకు ఉపాధి లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి సమయంలో ఇలా చేయడం మంచి ఆలోచనే అని నెటిజన్స్ కొనియాడుతున్నారు

## తిరుమలకు మరింత ఆధ్యాత్మిక శోభ : టీటీడీ ఈవో



తిరుమల, జూన్ 16: తిరుమలకు మరింత ఆధ్యాత్మిక శోభ చేకూర్చేలా ఇంజినీరింగ్ పనులు చేపట్టాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫుట్‌పాత్‌లు, తాగునీటి కొళాయిలు, మరుగుదొడ్లు ఇతర ఇంజినీరింగ్ పనులు ఉండాలని సూచించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. తిరుమలలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ధ్యానమందిరానికి సంబంధించిన దాత, ఆర్కిటెక్ట్‌తో చర్చించి పనులు వేగవంతం చేయాలన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 24 గోశాలలను నోడల్ గోశాలలుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని మరింత మెరుగ్గా నిర్వహించేందుకు స్థానిక దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని కోరారు. స్థానికాలయాల్లో గోపూజ నిర్వహణ మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోశాలలో గోమాతకు ఇష్టమైన సంగీతం వినిపించేలా పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. డిసెంబరులోపు ఎస్వీ గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ పూర్తి చేయాలని, దాణాను ఇక్కడే తయారు చేసి జనవరి నుంచి బయట కొనుగోలు చేయడం నిలిపివేయాలన్నారు.

## కొచ్చిన్ పోర్ట్ అథారిటీకి మూడు సంవత్సరాల కాలానికి కేంద్ర ప్రభుత్వం రుణాల చెల్లింపుపై మారటోరియం మంజూరు

న్యూఢిల్లీ, జూన్ 16:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, కొచ్చిన్ పోర్ట్ అథారిటీ (ఊఖం)కి బకాయి ఉన్న భారత ప్రభుత్వానికి మూడు సంవత్సరాల (2020-21, 2021-22 ఉ 2022-23) మారటోరియంను ఆమోదించింది. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి ఆమోదించిన మొత్తం రుణాలు రూ. 446.83 కోట్లు.

ఈ మొత్తాన్ని 2018-19 నుండి 10 వాయిదాలలో తిరిగి చెల్లించాలి. అయితే, కొచ్చిన్ పోర్ట్ అథారిటీ 2018-19 మరియు 2019-20 వాయిదాలను మాత్రమే చెల్లించగలదు. 2020-21 నుండి, కోవిడ్-19 మహమ్మారి కారణంగా ట్రాఫిక్ బాగా ప్రభావితమైంది. ఇది నగదు ప్రవాహాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసింది. ఫలితంగా, కొచ్చిన్ పోర్ట్ 2020-21 మరియు 2021-22 వాయిదాలను చెల్లించలేకపోయింది.

నవంబర్ 2021 నుండి అమలులోకి వచ్చేలా కొచ్చిన్ పోర్ట్‌ను మేజర్ పోర్ట్ అథారిటీస్ యాక్ట్, 2021 కిందకు తీసుకురాబడింది. 1936-37 నుండి 1994-95 వరకు వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యకలాపాల కోసం కొచ్చిన్ పోర్ట్ తీసుకున్న భారత ప్రభుత్వ రుణాలపై అపరాధ వడ్డీని మాఫీ చేసే ప్రతిపాదనను 24.08.2016న ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (అఅఇం) ఆమోదించింది.

## ఏడాదిన్నరలోనే ప్రభుత్వంలో 10లక్షల మంది నియామకం

న్యూఢిల్లీ, జూన్ 16:ప్రభుత్వంలోని అన్ని శాఖలు, మంత్రిత్వ శాఖల్లో గత ఏడాదిన్నర కాలంలో ఉద్యమ పంథాలో 10 లక్షలమంది నియామకాలు జరిగేలా ఆదేశాలిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర హోమ్, సహకార శాఖ మంత్రి అమిత్ షా కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక మాధ్యమం ట్విట్టర్ ద్వారా అమిత్ షా ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. "నవ భారతదేశానికి ప్రధాన ప్రాతిపదిక యువశక్తి మాత్రమే. యువజనులకు సాధికారత కల్పించేందుకు నరేంద్ర మోదీ నిర్విరామంగా పనిచేస్తూ వస్తున్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు, మంత్రిత్వ శాఖల్లో ఏడాదిన్నరలో 10లక్షలమందిని నియమించేందుకు మోదీ జారీ చేసిన ఆదేశాలు, తీసుకున్న నిర్ణయాలు యువజనుల్లో కొత్త ఆశలు నెరవేరడానికి, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయి." అని అమిత్ షా తన ట్విట్టర్ సందేశంలో పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖల్లో, మంత్రిత్వ శాఖల్లో 10లక్షల మంది నియామకానికి ప్రధానమంత్రి జారీచేసిన ఆదేశాలమేరకు ఉద్యోగ ఖాళీలను ఉద్యమ తరహాలో భర్తీ చేసేందుకు కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ గత ఏడాదిన్నర కాలంలో అనేక చర్యలు తీసుకుందని ఆయన అన్నారు.

## పట్టణ ప్రగతిలో ప్రతి పని పూర్తి చేసుకోవాలి

**- మోటార్ సైకిల్ పై ఖమ్మం కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పువ్వాడ**
**- అభివృద్ధి పనులు పరిశీలించి స్వయంగా పార పట్టి మురుగు తొలగింపు**
**- నిర్దేశించిన ఏ ఒక్క పని కూడా అగొద్దని ఆదేశం**

ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి):పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో కొనసాగుతున్న పలు పనులలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి మోటార్ సైకిల్ పై ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.చెరువు బజార్ లోని పాత కబెలా వద్ద చేపట్టనున్న ప్రధాన కాల్వ మురుగు తొలగింపు పనులను ప్రారంభించారు. ఆనంతరం మయూరి సెంటర్, ముస్తఫా నగర్, స్టేషన్ రోడ్, కస్బా బజార్, కమాన్ బజార్, రావి చెట్టు బజార్, చర్చ్ కంపౌండ్, దంసలాపురం ప్రాంతాల్లో పర్యటించి ఆయా పనులను పరిశీలించి స్వయంగా పాల్గొన్నారు. వైరా రోడ్డులోని బాబురావు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న కాల్వ పూడిక పనులను ప్రారంభించి స్వయంగా మురుగును తొలగించారు.పట్టణ ప్రగతిలో చేపట్టాల్సిన ప్రతి పనిని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న పారిశుద్యం, మురుగునీటి కాలువలు, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా వంటి పలు అంశాలను పరిశీలించి, నగర ప్రజలతో మంత్రి పువ్వాడ మాట్లాడారు. ప్రతి డివిజన్ లో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని కార్పొరేటర్, అధికారులను కోరారు.డివిజన్ లలో అవసరం అయిన చోట అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలు వలు ప్రజల వినతుల మేరకు నిర్మించాలన్నారు.అనంతరం





16వ డివిజన్ లో రూ. 15లక్షలతో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనం ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

# బేయర్ భారతదేశంలోని ప్రపంచ నంబర్ 1 యాంటీ ఫంగల్ బ్రాండ్ Canestenతో తన పోర్ట్‌ఫోలియోను విస్తరించింది.




హైదరాబాద్, జూన్ 16: బేయర్ యొక్క కన్స్యూమర్ హెల్త్ విభాగం వారి డెర్మటాలజీ పోర్ట్‌ఫోలియోను అజీనివబబివ్విని పేరుతో వారి యాంటీ ఫంగల్ సొల్యూషన్‌లను భారతదేశానికి తీసుకురావడం ద్వారా దాని విస్తరణను ప్రకటించింది. పౌడర్ మరియు క్రీమ్ ఫార్మాట్లలో అందుబాటులో ఉంటుంది, ఇది యాంటీ ఫంగల్ లక్షణాలను అందిస్తూ, చర్మ వ్యాధులను నివారించడంలో మరియు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. సులభంగా ఉపయోగించగల పరిష్కారం, అజీనివబబివ్విని అనేది దురద నుండి ఉపశమనాన్ని అందించే మరియు సంక్రమణ వ్యాప్తిని నిలిపివేసే ఫుల్-సైకిల్ చర్మ సంక్రమణ నియంత్రణ సూత్రీకరణ.

బాయర్ ఒరిజినల్ రీసెర్చ్ మాలిక్యూల్ క్లోట్రిమాజోల్ ఆధారంగా రూపుదిద్దుకున్న క్యానెస్టెన్ ఎంతో ఉపశమనా న్ని అందిస్తుంది, ఎందుకంటే, ఇది విస్తృత శ్రేణి ఫంగల్ స్కిన్ ఇన్ఫెక్షన్లను నయం చేయగలుగుతుంది. క్యానెస్టెన్ యాంటీ ఫంగల్ డస్టింగ్ పౌడర్ అనేది సూపర్ ఫిషియల్ స్కిన్ ఫంగల్ ఇన్ఫెక్షన్ల నిరోధం, థెరపీ, ఫాలో అప్ ట్రీట్ మెంట్ లో ఉపయోగించబడుతుంది. ఇది సాధారణ టాల్కమ్ పౌడర్ తో పోలిస్తే వేడి, ఎర్రబారడం, కందిపోవడం, చర్మం దురద, ఫంగల్ ఇన్ఫెక్షన్ నుంచి 5 రెట్ల రక్షణను అందిస్తుంది.

క్యానెస్టెన్ క్రీమ్ అనేది రింగ్ వామ్, జాక్ ఇచ్, స్కిన్ క్యాండిడియాసిస్, అథ్లెట్స్ ఫుట్, ఇరిత్రాస్మా, ఫంగల్ నెయిల్ ఇన్ఫెక్షన్ తో పాటుగా ఇతర ఫంగల్ స్కిన్ ఇన్ ఫెక్షన్ల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. క్యానెస్టెన్ ఎస్ క్రీమ్ అ నేది ఇన్ ఫ్లమేటరీ లెసియన్స్ తో కూడిన స్కిన్ ఫంగల్ ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగించబడుతుంది. క్యానెస్టెన్ వి6 టాబ్లెట్లు సంక్లిష్ట వుల్వోవజినల్ కాండిడోసిస్ థెరపీలో తమ ప్రభావశీలతను నిరూపించుకున్నాయి.

110 దేశాల్లో లభ్యమవుతూ, యాంటీ ఫంగల్ సొల్యూషన్స్ లో మార్కెట్ అగ్రగామిగా ఉన్న క్యానెస్టెన్ భారత దే శంలో ఆవిష్కరించబడడం జీవితంలోని అన్ని దశలకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సైన్స్ ఆధారిత పరిష్కారాలను అందించేందుకు దృష్టి పెట్టడంపై బాయర్ కు గల కట్టుబాటును తెలియజేస్తుంది. క్యానె స్టెన్ వంటి సొల్యూషన్స్ తో బాయర్ మహిళల్లో ఫంగల్ చర్మవ్యాధులను నయం చేయాలని భావిస్తోంది. నిజానికి ఫంగల్ చర్మవ్యాధులను మహిళలు నిర్లక్ష్యం చేస్తుంటారు. ఫంగల్ ఇన్ఫెక్షన్లు వెలువరించే తొలి సంకేతాలను పట్టించుకోరు. ఆ బాధలను భరిస్తూ, వంటింటి చిట్కాలతో వాటిని నయం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. చెమట, చెమటకాయలు, చర్మం ఎర్రబడడం లాంటివాటికి భారతదేశంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే ప రిష్కారం టాల్కమ్ పౌడర్. అది సరైన విధంగా నయం చేస్తుందా లేదా అనే దాన్ని పట్టించుకోకుండానే మహిళ లు దాన్ని వాడుతుంటారు. నిపుణలు చెప్పే పరిష్కారాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ విధ మైన ప్రవర్తనతో పోరాడాలని క్యానెస్టెన్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ రూపొందించనున్న కమ్యూనికేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఆవిష్కరణ గురించి బాయర్ కన్స్యూమర్ హెల్త్ ఇండియా కంట్రీ హెడ్ సందీప్ వర్మ మాట్లాడుతూ, "భారతీయు లందరికీ స్వీయ సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలనే మా ఆశయసాధనకు బాయర్ లో మేం నిరంత రం కృషి చేస్తుంటాం. మహిళలు, మరీ ముఖ్యంగా చురుకైన జీవితం గడుపుతున్నవారు భారతదేశపు వేడి పరిస్థి తుల్లో ఫంగల్ స్కిన్ ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంటుంది. సత్వరమే లక్షణాల గుర్తింపు, నిర్ధారణ, చికిత్స వంటి ఉపశమనం అందిస్తాయి, అవి మళ్లీ మళ్లీ రాకుండా చూస్తాయి, జీవన నాణ్యతను పెంచుతాయి. దీనికి గా ను మేం మా అత్యుత్తమ అంతర్జాతీయ పరిష్కారాన్ని భారతదేశానికి తీసుకువచ్చాం. ప్రపంచవ్యాప్తంగా దాన్ని కో ట్లాది మంది మహిళలు ఇప్పటికే విశ్వసించారు. ఫంగల్ స్కిన్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు అసౌకర్యంగా భావించ డం, వాటి గురించి దాచిపెట్టాలనుకోవడం కన్నా కూడా క్యానెస్టెన్ తో నయం చేసుకోవడం, జీవితాలను పూర్తి స్థా యిలో ఆనందంతో గడిపేలా వారిని మేం ప్రోత్సాహించాలనుకుంటున్నాం" అని అన్నారు.

# నిఖత్ జరీన్‌కు నిజామాబాద్‌లో జన నీరాజనం



నిజామాబాద్, జూన్ 16: ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ షిప్ సాధించి తన సొంత గడ్డ నిజామాబాద్ నగరానికి గురువారం తొలిసారిగా అడుగుపెట్టిన అంతర్జాతీయ బాక్సర్ నిఖత్ జరీన్‌కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు.

ముందుగా ఫులాంగ్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ మీదుగా ఖలీల్ వాడిలోని న్యూ అంబేద్కర్ భవన్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నిఖత్ జరీన్ టాప్ లెస్ జీపులో ప్రధాన మార్గం గుండా తాను సాధించిన ప్రపంచ చాంపియన్ షిప్ పతాకాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగగా.. వివిధ క్రీడా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువతీ యువకులు, విద్యార్థులు, క్రీడాభిమానులు మువ్వన్నెల జెండాలు చేతబూని బైక్ లపై నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.

నిఖత్ జరీన్ రాకతో నగరంలో సందడి వాతావరణం నెలకొంది. న్యూ అంబేద్కర్ భవన్ వద్ద మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, షకీల్ అమీర్, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు, నగర మేయర్ నీతూకిరణ్ తదితరులు నిఖత్‌కు ఘన స్వాగతం పలికారు.

మంత్రి వేముల నిఖత్‌కు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని, ఆమెకు బాక్సింగ్‌లో ఓనమాలు నేర్పించిన తొలి గురువు కోచ్ సంసాముద్దీన్‌కు యాభై వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల కూడా నిఖత్‌కు లక్ష రూపాయల నగదు పారితోషికాన్ని అందించగా, ఎమ్మెల్యే షకీల్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బోధన్ నియోజకవర్గంలో నిఖత్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఇంటి స్థలం కేటాయిస్తానని ప్రకటించారు.

ఈ సందర్భంగా సన్మాన సభలో మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ క్రీడా పటంలో నిఖత్ జరీన్ భారతదేశం పేరునే కాకుండా తెలంగాణ ప్రతిష్ఠను నిలిపిందన్నారు. ప్రపంచ చాంపియన్ గా సాధించిన విజయం ఎంతో అద్భుతమైన ఘట్టమని కొనియాడారు.

నిజామాబాద్ బిడ్డ ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ కావడం మన అందరికి గర్వ కారణమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ క్రీడా రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారని ఆయన తెలిపారు. నిఖత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు.

నిఖత్ జరీన్ మాట్లాడుతూ.. నిజామాబాద్‌కు వచ్చిన తనకు పెద్ద ఎత్తున స్వాగతం పలకడం పట్ల చాలా ఆనందంగా ఉ ందన్నారు. అందరి దీవెనలతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తానని తెలిపారు.

# సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు

**– మెరుగైన సమాజం కోసంనగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఖమ్మం టౌన్ ఏసీపీ అంజనేయులు అన్నారు**



ఖమ్మం, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి):శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ పర్యవేక్షణలో పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టిని సారించి నగరాన్ని సీసీ కెమెరాలతో నిఘా నీడల్లోకి తీసుకొచ్చేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు నగరంలోని ఆజీజ్ గల్లీ, బొమ్మన సెంటర్, పరిసర ప్రాంతాల దుకాణాల యజమానులతో సీసీ కెమెరాల ప్రాధాన్యత, ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం అతిధి హోటల్ రెసిడెన్షియల్ హాల్లో నిర్వహించారు.

ఏసీపీ మాట్లాడుతూ ...నేరస్తులు కూడా కొత్త తరహా పద్ధతులను ఎంచుకుని నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న ప్రస్తుత తరుణంలోమీ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల కదలికలు, అసాంఘీక కార్యకాలపాలను కట్టడి చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నారు.

24 గంటలు నిర్విరామంగా పనిచేసే ఒక సీసీ కెమెరా వందమంది కానిస్టేబుళ్లతో సమానమని పెర్కొన్నారు. నేరస్థులు ముందుగా సీసీ కెమెరాలు ఉన్నాయంటేనే నేరాలను చేసేందుకు భయపడతారని ఒకవేళ తెగించి చేసినా వాటి పుటేజీల ఆధారంగా శిక్ష పడుతుందన్నారు.

స్థానికుల చొరవతో వివిధ కాలనీ సంఘాలు, వ్యాపార సంఘాలు, చిరు వ్యాపారులతో సహా ఆలయాలు, మజీద్‌లు, చర్చిల కమిటీలు ఇలా అన్ని వర్గాల వారు ముందుకు వచ్చి పోలీసు లక్ష్య సాధనలో అందరూ తోడ్పాటునందిస్తే ప్రజా రక్షణ, పోలీసుల లక్ష్యం త్వరగా పూర్తవుతుందన్నారు.

కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ చిట్టిబాబు, పాల్గొన్నారు.

# సంక్షేమానికి పెద్దపీట

**-విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

రంగారెడ్డి, జూన్ 16: సంక్షేమ రంగానికి తెలంగాణ సర్కారు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్‌నగర్‌లో రూ. 2.25కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణ ప్రగతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రతి ఆరు నెలలకు ఒక సారి పల్లె, పట్టణ ప్రగతి పనులు జరుగుతున్నాయని అన్నారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. తుక్కుగూడ అభివృద్ధికి రూ. 34కోట్లతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. దాదాపు సర్దార్‌నగర్ అభివృద్ధికి రూ. 7కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

కరోనా తర్వాత సర్దార్‌నగర్‌కు బస్సులు నడపడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో, డిపో అధికారులతో మాట్లాడి బస్సులను నడిచేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని తెలిపారు. ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందజేస్తామని చెప్పారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో 52 కంపెనీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానికులకే ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 80వేల ఉద్యోగాల్లో ప్రతి ఒక్కరూ నైపుణ్యతతో చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని యువకులకు సూచించారు.

పట్టణ ప్రజలకు ఇబ్బందులు రాకుండా బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ బోధనను ప్రవేశ పెట్టామని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. దశలవారీగా తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్ వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రెడ్డిగళ్ల సుమన్, బాధావత్ రవినాయక్, సప్పిడి లావణ్యరాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్‌గౌడ్, రాజమోని రాజు, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్ రాజు, నాయకులు బాట సురేశ్, పెంటమల్ల సురేశ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పునూతల శ్రీనివాస్, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు యాదగిరి, నర్సింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సుకు సన్నాహాలు

అమరావతి, జూన్ 16:విశాఖపట్నంలో త్వరలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సును నిర్వహించేందుకు ఏపీ సర్కార్ సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్శించేలా పెట్టుబడిదారుల సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతున్నమని సీఎంకు తెలిపారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లుపై చర్చించేందుకు వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి జగన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి ప్రణాళిలను ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పారదర్శకంగా పారిశ్రామిక విధానాలు ఉన్నందునే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలు అడుగులు వేస్తున్నారని సీఎం జగన్ ఈ సందర్భంగా చెప్పారు.

రాష్ట్రంలో 28,247 ఎంఎస్ఎంఈలు కాకుండా 96 భారీ పారిశ్రామిక యూనిట్లు తమ కార్యకలాపాలను ప్రారంభించడం వల్ల గత మూడేండ్లలో గణనీయమైన పారిశ్రామిక అభివృద్ధి జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రూ. 1,51,372 కోట్ల పెట్టుబడితో దాదాపు 61 యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని, 1,77,147 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు చెప్పారు. అలాగే, మరో ఐదు యూనిట్లు నిర్మాణ పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు 92 పరిశ్రమలు రాష్ట్రంలో రూ. 2,19.766 కోట్ల పెట్టుబడులు పెట్టడం ద్వారా 3,19,829 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తమ ఆసక్తిని వ్యక్తం చేశాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో నక్కపల్లి నోడ్, కాళహస్తి నోడ్‌ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు వివరించారు.

ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల స్పెషల్ సీఎస్ కరికల్ వలవెన్, పరిశ్రమల డైరెక్టర్ జి సృజన, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జే సుబ్రహ్మణ్యం, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కే వెంకట్ రెడ్డి, ఏపీటీపీసీ చైర్మన్ కే రవిచంద్రారెడ్డి, మారిటైమ్ బోర్డు సీఈవో షణ్మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోదీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలకు జగన్ మద్దతు ఇవ్వాలి : రామకృష్ణ

అమరావతి, జూన్ 16: దేశంలో లౌకికవాదానికి ప్రమాదం పొంచి ఉన్న దృష్ట్యా రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఏపీ సీఎం వైఎస్ జగన్ మద్దతు ఇవ్వాలని సీపీఐ ఏపీ కార్యదర్శి రామకృష్ణ సూచించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ తమ విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక హోదాను సాధించుకోవడానికి జగన్‌కు మంచి అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కేంద్రం మెడలు వంచుతానని అన్న జగన్ తన స్వార్థం కోసంకేంద్రం వద్ద మోకాలు వంచాడని ఎద్దేవా చేశారు.అధికారం కోసం పాదయాత్ర చేసిన జగన్ నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బయటకు రావడం లేదని విమర్శించారు. రైతులకిచ్చిన హామీలను అమలు చేయడం లేదని రామకృష్ణ ఆరోపించారు. రైతాంగ సమస్యలపై ఏపీ ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు .

# దేశంలో శాంతి.. సామరస్యం పరిఢవిల్లాలని ప్రార్థించండి...

**-హజ్ యాత్రికులకు లగేజ్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్...**




కరీంనగర్ , జూన్ 16(నేటినిజం ప్రతినిధి): దేశంలో, రాష్ట్రంలో శాంతి, సామరస్యం పరిఢవిల్లాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించాలని తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు..ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హజ్ యాత్రికులను కోరారు. గురువారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో తెలంగాణ హజ్ కమిటీ ద్వారా 2022 సంవత్సరానికి పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన యాత్రికులకు గులాం అహ్మద్ హుస్సేన్, మరో హజ్ కమిటీ సభ్యుడు ఇర్ఫాన్ ఉల్ హఖ్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ హజ్ కమిటీ దేశంలోనే అత్యుత్తమ సేవలను అందిస్తోందన్నారు. బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, సీఎం కేసీఆర్ ల ప్రత్యేక చొరవతో హజ్ యాత్రికులకు సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ నియమాలను పాటిస్తూ, షెడ్యూల్ ప్రకారం యాత్రికులు దిగ్విజయంగా హజ్ యాత్ర చేసి, క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షఫీయుద్దీన్ ఎజాస్, హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రి, సదర్ ఖాజీ మంఖబత్ శాఖాన్, హాఫీజ్ వసిముద్దీన్, కార్పొరేటర్లు శర్ఫుద్దీన్, అఖీల్ ఫిరోజ్, నాయకులు అజర్ దబీర్, ఖమరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ..బస్సు ఢీ 1 డ్రైవర్‌కి తీవ్ర గాయాలు

ఖమ్మం, జూన్ 16 (నేటినిజం ప్రతినిధి):లారీ ..బస్సు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. బయ్యారం నుండి మణుగూరు వెళ్తున్న మణుగూరు డిపో బస్సు .. మణుగూరు నుండి వస్తున్న బొగ్గు లారీ రామానుజవరం వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో.. బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలు అవ్వడంతో అతనిని హాస్పటల్ కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఏరియా ఆసుపత్రికి కంటి వైద్య పరీక్ష పరికరాన్ని అందించిన జువ్వాడి వెంకటేశ్వరరావు



రాజన్న సిరిసిల్ల, జూన్ 16: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ న్యాయవాది జువ్వాడి వెంకటేశ్వరరావు,తన తండ్రి జువ్వాడి రామ్ గోపాల్ రావు జ్ఞాపకార్థం. గురువారం వేములవాడ ఏరియా ఆసుపత్రికి కంటి వైద్య పరీక్ష నిర్వహించే పరికరాన్ని అందజేశారు. సుమారు లక్షా 50 వేల రూపాయల విలువ చేసే ఈ పరికరాన్ని అందజేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేగులపాటి మహేశ్ రావు తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తమ వంతుగా సహాయం అందించిన వెంకటేశ్వరరావుకు ఆసుపత్రి తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్,జువ్వాడి వెంకటేశ్వరరావు, ప్రతాప సంపత్ కుమార్, గొంగళ్ళ రవికుమార్, కుంట అనీల్ కుమార్, పులి రాంబాబు, నగుబోతు రవీందర్, ప్రతాప నటరాజు, జూలపల్లీ వెంకట రాజేశ్వర్ రావు, పొలాస రాజేందర్ , కొప్పుల హనుమాన్, మహ్మద్ అబ్దుల్ రఫిక్, గొండ ప్రసాద్, కుమ్మరి శంకర్, కత్రోజు అశోక్ తదతరులు పాల్గొన్నారు.

# కొణిజర్లలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

**- దేవతా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరు**
**-- రూ. 50వేల విరాళం**



ఖమ్మం, జూన్ 16 (నేటినిజం ప్రతినిధి):కొణిజర్ల: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొణిజర్ల మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బొడియాతండాలో జరిగిన దేవతా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో పాల్గొన్నారు. కోలాటం, డప్పు నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో పొంగులేటికి వేదపండితులు, ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఎంపీపీ గోసు మధు, జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, ఏలూరి శ్రీనివాసరావు, దొడ్డపునేని రామారావు, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, కన్నగంటి రావు, కొనకంచి మోషే, గడల నరేందర్ నాయుడు, బండి రామారావు, ఇంజం పిచ్చయ్య, మద్దిన్ని ఆదినారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, ఇంజం వెంకటేశ్వర్లు, వడిత్యా రంగారావు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, ధారవత్ రాంబాబు, తదితరులు ఉన్నారు.

# ఏపీ టెన్త్ విద్యార్థులకు తీపికబురు.. బెటర్ మెంట్‌కు అవకాశం..

అమరావతి, జూన్ 16:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెన్త్ విద్యార్థులకు తీపి కబురు అందించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి టెన్త్ విద్యార్థులకు బెటర్‌మెంట్ అవకాశమిచ్చింది. 50 మార్కుల కంటే తక్కువ వచ్చిన ఏదైనా రెండు సబ్జెక్ట్‌లకు సప్లిమెంటరీలో బెటర్‌మెంట్ రాసే అవకాశమిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను సబ్జెక్ట్‌కు 500 రూపాయల చొప్పున రెండు సబ్జెక్ట్‌లకు 1000 రూపాయిల ఫీజుగా నిర్ణయించింది.

ఇప్పటి వరకూ ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు మాత్రమే బెటర్‌మెంట్ అవకాశం ఉంది. కాగా, రెండేళ్ల కోవిడ్ పరిస్థితులతో ఉత్తీర్ణతాశాతం తగ్గిన నేపథ్యంలో పదవ తరగతి విద్యార్థుల సౌలభ్యం కోసం బెటర్‌మెంట్ అవకాశమిస్తూ నిర్ణయం తీసుకుంది.

# కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలి..ముక్త కంఠంతో నినదించిన ఎన్నారైలు

హైదరాబాద్, జూన్ 16: ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల ఎన్నారైలతో జరిగిన జూమ్ సమావేశం విశేషాలను ప్రగతి భవన్‌లో టీఆర్ఎస్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు వివరించారు.

సమావేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రజల అవసరాలే ఎజెండాగా జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ కీలక పాత్ర పోషించే దిశగా అడుగులు వేయాలని చేసిన తీర్మానాన్ని ప్రపంచ వ్యాప్తంగా వున్న ఎన్నారైలు అందరూ ముక్త కంఠంతో కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతించారని వివరించారు.

అలాగే మహేష్ బిగాల రానున్న రెండు వారాల తన యూరప్ పర్యటనను కేటీఆర్‌కు వివరించారు. యూరప్‌లోని వివిధ దేశాలలో అన్ని రాష్ట్రాల ప్రతినిధులని కలిసి దేశ ప్రజల అవసరాలే ఎజెండాగా జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ పాత్రపై వివరిస్తామన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మహేష్ బిగాలను అభినందించారు.

# కరోనా సోకిన చిన్నారులకు ప్రమాదకర కాలేయ వ్యాధి.. తాజా అధ్యయనంలో వెల్లడి!

న్యూఢిల్లీ, జూన్ 16:కరోనా తగ్గుముఖం పట్టినా చిన్నారులను పోస్ట్ కొవిడ్ లక్షణాలు వెంటాడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 34 దేశాల్లో 700 మంది పిల్లలు అక్యూట్ హెపటైటిస్‌తో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. ఈ వ్యాధితో పదిమంది పిల్లలు ప్రాణాలుకూడా కోల్పోయారు. ఈ అక్యూట్ హెపటైటిస్‌కు సంబంధించిన మొదటికేసు యూకేలో మొదటిసారి బయటపడింది. ఈ ప్రమాదకర కాలేయ వ్యాధికి కారణం అంతుచిక్కడం లేదు. సాధారణంగా హెపటైటిస్‌కు హెపటైటిస్– ఏ, బీ, సీ, డీ, ఈ అనే ఐదు వైరస్‌లు కారణమవుతాయి. కానీ ఈ అక్యూట్ హెపటైటిస్ కేసుల్లో ఈ వైరస్‌లు కనిపించలేదు. దీంతో ఇది పోస్ట్ కొవిడ్ లక్షణమని పరిశోధకులు తేల్చారు.ఇజ్రాయెల్‌కు చెందిన టెల్ అవీవ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు తేలికపాటి కొవిడ్ –19నుంచి కోలుకున్న ఐదుగురు చిన్నారులపై అధ్యయనం నిర్వహించారు. వీరిపై రెండు రకాల క్లినికల్ ట్రయల్స్ చేశారు. ఇందులో 3,5 నెలల వయస్సుగల ఇద్దరు చిన్నారులు తీవ్రమైన కాలేయ సంబంధ వ్యాధి (అక్యూట్ హెపటైటిస్)తో బాధపడుతున్నట్లు గుర్తించారు. కొవిడ్ కంటే ముందు వీరిద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం వీళ్లకు కాలేయ మార్పిడి చేయాల్సిన అవసరముందని పరిశోధకులు అంటున్నారు. మిగిలిన ముగ్గురు పిల్లల్లో 8, 13 ఏళ్ల వయస్సుగల ఇద్దరు కొలెస్టాసిస్ హెపటైటిస్ అనే కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతున్నట్లు కనుగొన్నారు. వారికి స్టెరాయిడ్స్ ఇవ్వగా కాలేయ ఎంజైమ్స్ మెరుగుపడ్డాయని పరిశోధకులు తెలిపారు.







Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com